శ్రీకృష్ణతులాభారము

(అయిదంకముల నాటకము)

సూర్యప్రకాశరాయ

విరచితము.



ప్రకాశకులు,

కాళహస్తి తమ్మారావు అండ్ సన్సు,

సంస్కృతాంధ్ర బుక్కు డిపో, రాజమంద్రి.

1936.



శ్రీకృష్ణ తులాభారము

(అయిదంకముల నాటకము.)

కీ॥ శే॥ కాళహస్తి సూర్యప్రకాశరావు గారిచే
రచియింపఁబడినది.



ప్రకాశకులు

కాళహస్తి తమ్మారావు అండ్ సన్సు.

సంస్కృతాంధ్ర బుక్కుడిపో,

రాజమండ్రి.

1936

(డ్యుప్లికేటు కాపీ రైటు) వెల 0—12—0

శ్రీ సీతారామాంజనేయ ప్రెస్,
ఇన్నీసుపేట
రాజమండ్రి.

యీ నాటకము చాలా కాలము క్రిందట [illegible]బడినదై నప్పటికి యిప్పటి నాటక సమాజముల కనుకూలముగా వున్నది. కొన్ని సమాజముల వారు ప్రచురింప గోర ప్రచురించినాము. అచ్చు తప్పు లున్నవి. రెండవ కూర్పునందు సవరింతుము.

1936. ఇట్లు.

రాజమండ్రి. పాపయ్య లింగం.

భూమిక.

పాఠకమహాశయులారా!

పౌరాణిక నాటకములలో “శ్రీకృష్ణ తులాభారము” సర్వోత్తమమయినది. పలువురు గ్రంథకర్తలు పలుతెఱంగుల సత్యభామా గర్వభంగ సూచకమగునే తద్వృత్తాంతమును రచించిరి. కాని స్టేజికి చక్కగా ననుకూలపడుటకు, హృద్యములగు పద్యములతోడను, రసవంతములగు సంభాషణములతోడను అత్యద్భుతకథావిధానముతోడనున్న యీనాటకము నాంధ్రలోకమున కర్పించుచున్నాము. ఇందుంగల “ఇతనిపాదమెవడా” “అంచమైనారదా” యనునారదుని పద్యములును “స్వేచ్ఛమైఁ జరియించు సింగము,” నగనను “మహిమమణి మయమందిరంబుల” సత్యాంగనా గాన్ముర్ని” అను శ్రీకృష్ణుని పద్యములును, ఎన్ని పర్యాయములు చదివినను చదువవలెననిపించు యుండును. వసంతకుని హాస్యసంభాషణము నారదుని చాతుర్యము. కృష్ణునిమాయ సత్యభామయొక్క యభిమానము. రుక్మిణీదేవియొక్క పాతివ్రత్యము చక్కగాఁ జిత్రింపఁ బడినవి. “సకలభాండాగారములను నారద ప్రోక్తమగు పద్యము హృద్యము మోహావృతమనస్సులగు స్త్రీహృదయములను విశదీకరించుచున్నది. “పరమేశ్వరుని బట్టి బంధింపవలెనన్న“ అనుపద్యము భక్తిప్రభావమును జాటుచున్నది. సర్వవిధముల మనోహరమై, సర్వోత్తమమై, ప్రదర్శన యోగ్యముగ విరాజిల్లుచున్న యీ నాటకము సర్వజనుల కాదరణీయముగా నుండునా!

ఇట్లు.
ప్రకటనకర్తలు.

హెచ్చరిక.

ఈనాటకము గ్రంథకర్త కాపీరైటు హక్కు నాకు చెందియున్నది. నాయనుమతిలేనిదే యెవరును దీనిని పూర్తిగాయు గాని, కొంత గాని ముద్రింపరాదు. అట్లు చేసిన మొదల నష్టమునకు బాధ్యులగుదురు.

నాటకసమాజములు నాయనుమతిని బడసి దీనిని ప్రదర్శించుకొనవచ్చును.

ఈ నాటకమున వచ్చు పాత్రలు.



పురుషులు.

1. శ్రీకృష్ణుడు కథానాయకుడు
2. నారదుడు
3. వసంతకుడు కృష్ణుని నేహక చెలికాడు.
4. ఇంద్రుడు

స్త్రీలు.

1. సత్యభామ కథానాయకి
2. రుక్మిణి పట్టపుమహిషి
3. మిత్రవింద } కృష్ణుని యితరభార్యలు.
4. జాంబవతి } కృష్ణుని యితరభార్యలు.
5. శచీదేవి ఇంద్రునిపత్ని
6. నళిని సత్యభామయొక్క చెలికత్తె.



నాంది

శా॥ శ్రీకల్యాణ గుణాన్వితుండు త్రిజగ ♦ త్సేవ్యుండు, భవ్యుండు, సు
శ్లోకుండాద్యుఁ డనంతుఁడు పరమే ♦ శుండప్రమే యుండు, లో
కైకారాధ్యుఁడు, శక్తియుక్తుఁ, డమలుం ♦ డాద్యంతశూన్యుండు శ్రీ
మైకస్థానుఁడునైన కృష్ణుఁడిడు మీ ♦ కత్యంత సౌభాగ్యముల్!

సూత్రి — (తెరవంకఁ జూచి) ఓయీ! స్వాంత! అలంక రించుకొనుట ముగిసిన నీవొక పరియిటురమ్మా?

నటు — (ప్రవేశించి) ఏమిసెలవు!

సూత్రి — ఈరాత్రి మనమేదియో మనోహర నాటకమాడి వీరిమనంబుల రంజిల్లఁజేయ గలమని భావించి, వీరందఱు ప్రదర్శనము కొఱకు వేచియున్నారు.

నటు — ప్రభూ! కవిగాయక పండిత మహానట సంశోభిత మగు నీ ప్రదర్శన శాలలోఁ గించిదజ్ఞులమగు మనము ప్రదర్శనమున కారంభించి, సభ్యులను మెప్పించఁ గలమా! స్తనశల్య పరీక్షకు గడంగు మహానీయు లిందెందఱుండురోగదా!

సూత్రి — ఓయీ! నీకాసందియ మక్కఱలేదు. గుణగ్రహ ణైక పారీణులగు వీరుమన దోషములను లెక్కింపరు. క్షీరోదకంబులు కలసియున్నను, రాయించ, కేవలము క్షీరమును మాత్రమే గ్రహించునుగదా! నటులు సవినయులైనఁ బ్రేక్షకులు వారి లోపములను గణింపరు. అటుఁగాక, వారు గర్వాంధకారని మగ్నులయిన, న

గుజాటు పాలమొ్వర

నటు — [illegible] వచ్చి
నది. సత్యభామా గర్వభంగ మనబడు శ్రీకృష్ణ తులాభారనాటకము
ను. మనమిప్పుడు ప్రదర్శించిన నటనాలోపము లున్నను ఇదివృత్తిగా
కర్షవంతమాయినదగుటచే నెప్పటి సభ్యులు సంతోషింతురు!

సూత్రధారి — [illegible] !

నటు — అలాగైన మీమియు లేదు. సభ్యుల కోరిక మనవి
చేసికొని మనము సకేంగ [illegible] తిము.

(సభ్యులవంక, దిరిగి) పూజ్యులగునో సభసదులారా!

సీ॥ పారిజాతంబున భగవానుం గౌరి
గొనపోవ సత్రాజితి సంకుమ డ!
కలహాశ సంపాదం గాంచి మోహాప్త
సత్యభామ వ్రత సనరాశేందె [illegible]
బతిని హితుని జేయ ప్రతిమాన సాచి శ్రీ
కృష్ణుని గర్వ ప్రవృత్తి చేత
నామె నారదునకు నర్పించినంతనే
తుల దూచుకొనుటకై బోడరుసప్పుడు

ఆ॥ వే॥ భక్తి పాశమునసె ♦ బంధింపంబడు కృష్ణు
డామె సిరుల దూగ ♦ డచ్చెరువుగ
బట్టు మహిమ మెచ్చి ♦ భక్తితోం దులసి ద
ళంబు వేయ లేచె ♦ యదుసుతుండు.

ఇక నీ పోయి మనపనికి గడంగుదము రండు!

(ఇరువురు నిష్క్రమింతురు.)

తెరవ్రాలును.



శ్రీకృష్ణతులాభారము

ప్రథమాంకము.

మొదటిరంగము—స్వర్గము.

(ప్రవేశము—హరినామ సంకీర్తనము సేయుచు నారదుఁడు)

నార—(తనలో)

గీ. కలహమే భుక్తియని నాకుఁ • గమలభవుడు
ఫాలమున మూఁడు పఙ్క్తుల • వ్రాసియుండె,
గయ్యమును నేఁడెటో యిప్డు • కలుగఁజేసి,
తనిసెదను గోర్కి లీడేర • మనసునందు.

(ఆలోచన మభినయించుచు) ప్రస్తుతమెవ్వరికి పోరాటము పెట్టుదును? ఆ, స్మృతిపథంబునకు వచ్చినది. సత్యభామను సంతోషపెట్టుటకై, ఆమెపంపున శ్రీకృష్ణభగవానుఁడు శచీంద్రుని తోఁబోరి నందనవనంబునంగల పారిజాతంబును గైకొనినాఁడు. పాపమింద్రాణి నాటినుండియు నహోరాత్రములు పారిజాతమునకై పలవరించుచున్నది! పలవరించుట మాత్రమేకాదు. సత్యభామ తనకవమానము ఘటిల్లఁజేసిన దనియుఁ దలంచుచున్నది నేను తత్‌క్షణమే పోయి శచీదేవితోఁ బ్రసంగించి నాటకమాడెదను. సత్యభామకుఁ దనననాథుండె దనకు వశ్యుఁడనియు దా

శ్రీకృష్ణతులాభారము.

గీచినగీటు దాటఁడనియు గర్వము ప్రబలియున్నది. ఆదిలక్ష్మియు. లోకమాతయునగు రుక్మిణిని సైతము తృణప్రాయముగ భావించుచుఁ దక్కిన సవతులనెల్ల గేలిసేయుచున్నది. తాను గోరుటయే తడవుగా పారిజాతమును నందనందనుండు దనకందఁ జేయుటచే నాయమ్మకిప్పుడు కన్నుమిన్ను దెలియుటలేదు. ఇదే సమయము. ప్రయత్నపూర్వకముగా సత్యాదేవికి గర్వభంగ మొనరించి తీరెదఁగాక! ఇకఁ బాగుసేయక పోయి పౌలోమిని దర్శింతును.

(నిష్క్రమించును.)

రెండవరంగము—శయనాగారము.

(ప్రవేశము చింతాక్రాంతయై శచియు నామెనుపశమింప జేయుచు నింద్రుఁడును.)

ఇంద్రు—కాంతా! కారణముఁ దెలుపకే యేలనీవిట్లు జేలవై గుందెదవు? అఖండ వైభవాన్వితవగు నీకు విచారమేల?

సీ. వర్ణనాతీతమౌ ♦ భాగ్యంబు దనరారు
సురకాంత లెల్లరు ♦ సరసనుండ్రు
నాథుఁడా! దిక్పాల ♦ నాయకుండై యొప్పు
అమరావతీపురి ♦ యాలవాలఁ
మఖిలోకాధీశు ♦ లత్యంత భక్తితో
ముప్రొద్దులందున ♦ మొక్కుచుండ్రు
సంతానమాయుండె ♦ సంతసంబునుఁబూర్ణ
కొఱఁతరవ్వంతయుఁ ♦ గూడలేదు!
గీ. సర్వవిధముల శుభములు ♦ నంతరిల్ల
సక్కటా! యేల నీవిట్లు ♦ లనవరతము

పొక్కుచున్నావు మదిలోనఁ • బూవుఁబోఁడి!
కారణముదెల్పి వేగనా • గరుణఁజూడు

ప్రాణేశ్వరీ! నీవు వంతలంగుందుటచే నాచేతంబు సహితము డోలాయమానమై యున్నది. నీకహితములగు కార్యము లాచరింపఁబడినవా? లేక నిన్నువరయిన యవమానపరచితా? లేక నేను కార్యభారమునంజేసి. పొరబాటున నిన్నాదరింప మానితినా? తెలియఁజెప్పుము. విషయమెఱుంగకుంటచే నాకేమిచేయుటకు దోఁచకున్నది.

శచి—నాథా! నావిచారమును దీర్చుటకు మీకుశక్యముగాదు మీరేగుఁడు రాజ్యపాలనాధికార్యములను నిర్వహించుకొనుఁడు,

ఇంద్రు—అబలా! ఏమనుచున్నావు? సర్వగీర్వాణసందోహసంసేవితుండనగునేను నీవిచారమును దీర్పలేనా యేమీ? నీకిట్టిసందేహము అవిశ్వాసముఁగలిగించుటకు నాకచ్చెరువగుచున్నది. కులిశాయుధముంజేతఁబూని, కొండల రెక్కలం గూల్చిన ఆమేయ బలాఢ్యుఁడనగు నాకుదుస్సాధ్యమొండు గలదా? త్రిభువన పాలకుండగు దేవేంద్రుండు తన ప్రాణేశ్వరియొక్క వంతదీర్పలేఁడా! అన్నా ఏ తమాటాడితివి?

శచి—నాథా! ఉన్నమాటాడిన నులుకగును! ఎంతవారికేని బరనిందయాత్మస్తుతి తగదు. వజ్రాయుధముంచేతఁబూని, పర్వతంబులను భంజించితినని ప్రతాపములు పల్కుచున్నారు. కానిమొన్నఁ బారిజాతార్థమై వచ్చిన కృష్ణునితో యుద్ధమునేసిరిగదా! అందు మీపరాక్రమేమయినది. మీదర్పమవుడెందేగినది! అక్కటా సత్యభామ గర్వోద్రిక్తయై పారిజాతంబుఁగాంక్షించి యుండ నందనవనంబు మీపైదాడి వెడలిమిమ్ముల నిర్జించి యద్దానిం గొనిపోయినాఁడు. అదినాకుఁ బరాభవము గాదా? ఆలోచించి చూచినచో మీకవమానకరముగాదా! ఇంతకంటె నాసంతాపమునకు వేఱుకారణముండునే! ప్రాణాధికముగా నేను జూచుకొనుచున్న పారిజాతమిప్పుడు నాకెట్లు లభించును! అయ్యదిలేకున్న నా

హృదయమునందలబడి తగ్గదు. జగదారాధ్యుడగు వాసుదేవునితో బోరుటగాని, ఉపాయాంతరముచే నా పారిజాతమును మగిడి తెచ్చియిచ్చుటగాని నీకు సాధ్యమా?

ఇంద్రు——(తనలో) ఎంతకటా! మాటలు చెప్పుటకన్న కార్యములేయుండ నీమె మాటలాడినది. నిజముగను నేనిక్కార్యమున నసమర్థుడనే? సందేహమేల? నాడు రణరంగమున గృష్ణభగవానుడు పారిజాతము కొఱకు నాతో బోరుటకయిన వెనుదీయలేదు. తనభార్యయొక్క వాంఛితంబీడేర్చుట కాతడు సమర్థుడే! కాని నాసంగతియేమి? శచీదేవి సతతము పారిజాతమును దన ప్రాణాధికముగా దలచి, యత్యంత గారాబముతో నద్దానిని బెంచుచున్నది. అట్టిదిప్పుడు సత్యభామయొక్క యారామసీమ నలంకరించినది. ఇప్పుడది లభించుట యెట్లు? యీమె మనస్తాపమడంగుటెట్లు!

(తెరలో గానము)

ఇంద్రు——(వినుట నభినయించి) మహానుభావుడు త్రిలోకసంచారియగు నారదుడు కాబోలు! కలహభక్షు! వీనివలననే ప్రాణేశ్వరియగు శచికిట్టి దుఃఖము సంభవించినది. వీని యుద్బోధమువలననే కృష్ణుడు పారిజాతముం గొనిపోయినాడు.

(అవుడు నారదుడు ప్రవేశము)

నార——దేవేంద్రా! నీకును అమర సంతతికిని కుశలమా!

ఇంద్రు——కుశలమే! కాని మహాత్మా! మీప్రభావమూరక పోవునా!

నార——(తనలో) ఓహో! యీతడు నాప్రోత్సాహమే, పారిజాతాపహరణమునకు గారణమని గ్రహించి యిట్లు పలుకుచున్నాడు (ప్రకా) అమ్మా! ఇంద్రాణీ! నీవిట్లుంటివేమి?

శచీ—(తనలో) కారణము నీకుఁ దెలియదా యేమి? (ప్రకా) మునీంద్రా! నమస్కారము. బ్రహ్మమానస పుత్రుండవగు నీవు నానోటనే వినఁదలంతువేల?

నార—శచీదేవీ! నీమనమున నున్న మనోరథసిద్ధిరస్తు యని యాశీర్వదించుచున్నాను.

ఇంద్రు—(తనలో) ఈసాధ్వుఁడు ఆశీర్వచనమునా భిప్రాయవిశేషముగుటచే ముందు నీతఁడేదియో క్రొత్తయెత్తు నెత్తినాఁడని తోఁచుచున్నది. (ప్రకా) మునిపుంగవా! నీయాశీర్వచనము వ్యర్థముగాకూడదు అమోఘమై యొప్పవలయును.

శచీ—నాథా! నారదుండొంతెనయిన దగినవాఁడు విప్పుటకును గప్పుటకును గూడనితఁడే సమర్థుఁడు ఇమ్మహాత్ముని ప్రోత్సాహమువలననే నాముద్దుల పారిజాతము నాకు దూరమయినది.

నార—(సఖేదము) అమ్మా! నీమాటలయందలి యర్థము నాకు బోధపడుటలేదు.

శచీ—బోధపడునట్లు విస్పష్టము సేయఁగల మునా! నీవెఱుఁగవా

సీ॥ నీకతంబునఁగాదె ♦ నీరజనేత్రియౌ
సత్యకన్నకమాన పటుపజాలె
నీమూలమున గాదె ♦ నిత్యదోషదమైన
పారిజాతమునాకు ♦ దూరమాయె
నీయత్నమున గాదె ♦ నిఖిలాత్ముఁ డౌకృష్ణు
డాజిని నానాథు ♦ నడలఁజేసె
నీయుక్తిచె గాదె ♦ నిత్యదుఃఖాగ్నికి
నింధనంబైతిని ♦ నేనుసతము
గీ॥ మౌని! ఏమియునెఱుఁగని వానిపోల్కి
గొంపలంటించి చల్లగా ♦ గోరినన్నుఁ

దెబ్బ వేఁడుచునున్నావు ♦ తెలియవా కొమ్మ!
సర్వమును వేని చెప్పఁగ ♦ సాగెనె?

ఇంద్రుఁడు—(మందహాసముతో) కాంతా! కలహాప్రియుండగు నారదునిజక్కఁగా మన్నించితిని మాధవునితో యుద్ధముచేసి యోడినది మొదలు నాహృదయ మెట్లున్నదో దైవమునకెఱుక.

నార—అమరాధిప! "ఆహవరంగమందున జయాపజయంబులు దైవయత్నములు!" అనునుడివి నీవు వినలేదా! వాసుదేవునితో నోడి యోడితినన్న శంకం దక్కుము ఆవిషయమై నీవిచారము అనుచితము సాక్షాత్భగవంతుఁడగు కృష్ణునితో యుద్ధమొనరించి యోడుటలో నీకవమానము లేదు ఇఁక పారిజాతముం గూర్చి యేమనవా? అద్దానినిదిగో సంగ్రహించి నందనవనంబున ప్రతిష్ఠించి శచీదేవి యొక్క యభీష్టము దీర్చుటకు నేను బద్ధకంకణుండనై యున్నాను; చక్కని పాయ మొందాలో చించితిని అద్దాని మూలమున.

సీ॥ భక్తిపాశముచేత ♦ భగవంతుఁడైనను
బంధింపవచ్చునన్ ♦ మాటయొండు
గణనీయులగువారి ♦ కైన నుగర్వమ్ము
వర్జనీయంబను ♦ మాటయొండు
సద్భక్తి గరిమచే ♦ సాధింపరానిది
మహిలోన లేదను ♦ మాటయొండు
ధరఁ బతివ్రతపూన ♦ దైవమైనను సరే
వశ్యుఁడై తీరునన్ ♦ మాటయొండు
గీ॥ సత్యభామ గర్వంబును ♦ సమయఁజేసి
రుక్మిణీదేవి భక్తిని ♦ బ్రోపుఁజూపి
పారిజాతంబు నీకు న ♦ ర్పణముసేసి
జగములకు నెల్లఁబ్రీతిమైఁ ♦ జాటువాఁడ.

ఇంద్రు—సహబాస్! నారదా! నీవాక్యములు ప్రశంసార్హములు.

శచి—(సంతోషముతో) ఆహా! కార్యసిద్ధికయినను సమర్థుఁడవే! చెప్పినదెప్పనుగూడ నీవేతగుదువని నేను తొలుతనేనుడివితిని గాదా!

ఇంద్రు—నారదా! నీవున్నగడ యేదియో మాకుఁ దెలియదు కాని కార్యమువగాలిత్రము సఫలముచేయుటకు నిన్ను నేను హెచ్చరించుచున్నానంతియే!

శచీ—మునిచంద్రమా! ప్రస్తుతము నాకుఁ గలిగిన పరాభవమునకు మనసులోనే నెట్టిపరితాపమొందుచున్నానో నీవెఱుంగుదువుగదా! అవమానమునకుఁ బ్రతిక్రియ నాచరించియా సత్యాదేవిగర్వభంగమొనరించితే శీఘ్రగతి నచిర కాలములోనే, నీవాక్యములుసార్థకములగు, నాకుఁ బ్రమోదము ఘటిల్లును.

నార—అమ్మా! నీవు విచారముడుగుము నేను కార్యాచరణమునిశ్చయముగా విజయము నడపెదను నీవు సందేహింపక సంతోషముతో నుండుము ఇఁక నేను పోయివచ్చెదను.

శచీ—నీకువిజయము సేకూరుఁగాక!

ఇంద్రు—ఈప్సితంబీడేరుఁగాక!

నార—(తనలో) ఇఁక కావలసినంత సంతోషము సంతృప్తి!

(నిష్క్రమించును.)

ఇంద్రు—దేవి! ఎవనిమూలమున నివియంతయు కలిగినదో, వానివలననే సర్వము నిర్వహింపఁబడనున్నది ఇకవిచారమేల? రమ్ము పోవుదము.

(ఇరువురు నిష్క్రమింతురు.)

(తెరపడును.)



శ్రీకృష్ణతులాభారము.

ద్వితీయాంకము.

(ప్రవేశము) శ్రీకృష్ణుడు—సత్యభామ.

సత్య—నాథా! ఈబృందావన రామణీయకతను గుఱించి వర్ణిం చుట కాదిశేషునకైన శక్యము కాదుగదా!

ఉ. జగతిని నున్న సోయగము • సంగ్రహణంబొనరించి బ్రహ్మయే
 తగనిటుఁజేసె బోలు! మఱి ధారుణి • వేఱొకతావునందముగా
 నగఁబడదిట్టి సద్వనము నా • టతినీదయచేత నిందు నే
 నగవుదు గంగసంతసము • షద్యముగాఁగను బారిజాతముల్.

కృష్ణు—ఆపారిజాతమును దెచ్చియిచ్చువరకు నన్నుఁ బ్రాణముల తో నుండనిచ్చితివా?

సత్య—మీకునాయందుగల ప్రేమాధిక్యముచేతనే, నేనునట్టి స్వాతంత్ర్యముం బూనగల్గితిని నాథా మిమ్ములను గోపికలెందఱో వరించియుండిరిగదా! వారికంటె నాయందుగలఁగొప్పతనమేమి? మిమ్మునర్వ విధములచేతను బ్రేమపాశముచే బంధించుటచేతనే గదా రుక్మిణీదేవికినా పైనీర్ష్య జనించినది!

కృష్ణు—[తనలో] ఆహా! ఈమెగర్వాంధకారమునగన్నుగానకచరిం చుచున్నది; మహాపతివ్రతయగు రుక్మిణీదేవి నన్నునిశ్చలభక్తిపాశముచే బంధించి యారాధించుచుండఁగా నీమె ఐహికము. క్షణికమునగు ప్రేమ చేనన్నుఁ జూఱఁగొని తనశక్తికిని దానేయచ్చెఱువగుచున్నది. [ప్రకా] సత్యా! నిజమునకీకృష్ణుఁడు నీచేతిలోఁ గీలుబొమ్మవంటివాఁడు సుమా!

కృష్ణు—తప్పని యెవ్వరు పలుకఁగలరు? పలికి యెవ్వరు బ్రదుకగలరు ?

సత్య—(నవ్వుచుఁ గృష్ణుని బుగ్గపైఁ బొడిచి)అల్లరిగొల్లవాఁడా నీచమత్కారోక్తులను మానవుగదా!

కృష్ణు—సత్యా! ఇందుఁజమత్కారమేమున్నది. లోకారాధ్యుండనగునాకేచీవాట్లు, బుగ్గపోట్లుదప్పవుగదా! నిశ్చలప్రేమతో నేలుచున్న నీవట్లుమన్నించుచుండగా, నిన్నవమానపఱచినవారినిఁక నూరకుందువా?

సత్య—(ప్రణయములగు దృక్కులంబఱపుచు)కృష్ణా కారణమేదియోనాకుఁదెలియదు. కాని యెల్లప్పుడు నాకునీముఖారవిందమును సందర్శింపవలయుననియు, నీయధరసుధారసము నానవలయుననియు, నిన్ను ముద్దుఁగొనవలయుననియే యుండును.

కృష్ణు—(మందహాసముతో) భామా అదియేరుక్మిణికిని నీకును గలతారతమ్యము.

సీ. భక్తిపుష్పములతోఁ ♦ బాదద్వయంబును
బూజించి తనియునా ♦ పూవుబోఁడి
ప్రణయపాశముచేత ♦ బంధించి స్వాతంత్ర్య
మొందిసుఖంబును ♦ నందెదీవు
ఆధ్యాత్మికంబైన ♦ అమలప్రమోదంబు
నభిలషించిచరింతు ♦ నామెసతము
ఐహికంబైనట్టి ♦ యాశపెనంగొన
ననుఁజూచి మురియుచు ♦ మనుదునీవు

గీ. గౌరవాన్విత బుద్ధిమైఁ ♦ గ్రాలునామె
చనవు సంపాదనముసేసి ♦ తనరుదీవు
నన్ను దైవంబుగా, జూచు ♦ నాతియామె
భర్తగామాత్రమే యెంచు ♦ వనితవీవు.

సత్య—(కోపమభినయింపుచు)అవునవును. మీరుక్మిణిగొప్పది కాదని యెవ్వరుకాదని యెవ్వరు పలుకఁ గలరు? ఆమెకుఁ గలభక్తి నాకున్నదా? ఆమెకున్న జ్ఞానము నాకున్నదా? ఆమెకున్న వైరాగ్యము నాకున్నదా? గౌరవమేమో, మంచియేమో చెడ్డయేమో నేనేమెఱుఁగుదును? మీరుక్మిణికన్నియుఁ దెలియును. భక్తికి రూపమునకు సంపదకు, ఆచారమునకు, విద్యాబుద్ధులకు వేయేల? అన్నిఁటికినాకంటె నామెయేగొప్పది ఆమెయందంత యభిమానమున్నవాఁడ నక్కడికేల పోకపోయితివి? కాక నాగౌరవంబులెఱుంగని యీసత్యభామయింటికేమిపనియున్నది? దయచేయుము; వెంటనే దయచేయుము! రుక్మిణీభవనముకోనికేఁగి బంగారు తూఁగుటుయ్యాలలో నామహాభక్తురాలు పాదములొత్తుచుండ హాయిగా సుఖింపుము; ఇక నేను నీతో వనవిహార మొనరింపనేల? పోయెదను?

కృష్ణు—(సత్యను వారించుచు) సత్యా! నీకింత యాగ్రహమేల? నేనన్న తప్పేమి? నీవు నిశ్చలమగు ప్రేమతో నన్నారాధించుచున్నావు? రుక్మిణిభక్తితోఁ గొలుచుచున్నదంటిని ఇందుదోషమేమున్నది? రుక్మిణీగృహమున కేఁగుమని నన్ను నెంటుచున్నావు? ఇన్నిదినములనుండియు నీభవనము బట్టుకొని వ్రేళ్ళాడుచున్నందుల కిదిఫలమా?

(తెరలో వసంతకుఁడు)

అదిమాత్రమేకాదు; చీవాట్లు, కాలితాపులు వానితోఁ బాటు(ప్రహారణములు.)

కృష్ణు—వసంతకుఁడు కాఁబోలు వచ్చుచున్నాఁడు మోమునం బొడసూపు కోపచిహ్నముల రూపుమాపి ప్రశాంతనుందము.

(అంత వసంతకుఁడు ప్రవేశము)

వసం—కృష్ణా! కృష్ణా! తప్పినదికాదయ్యా!

సత్య—బాపఁడా! నీకేమితప్పలేదు?

వసం—అమ్మా! యింకేమి? నీవెఱుఁగవా? నీకుమాత్రము నా భార్యకున్న పాండిత్యము లేదా?

కృష్ణ—(నవ్వుచు) చెలికాఁడా! హాస్యసంభాషణము మాని అసలుంసగతేదో చెప్పుము.

వసం—హాస్యమునకేమున్నదయ్యా! సంగతికేమున్నది? ఇంటింటాయున్నదే! మాయింటనున్నది! అందువిచిత్రమేమి, (మెల్లఁగా) సత్యభామగారిచేత నీకు సాధింపులు తప్పుటలేదు—మాయాబిడచేత నాకుఁ జీవాట్లు తప్పుటలేదు.

సత్య—బ్రాహ్మణుఁడా! పిల్లికన్నులను మూసికొని పాలుద్రావుచు లోకము తన్నుఁగానకలేదను కొన్నదఁట! కృష్ణునతో నీవు పలికిన పలుకులు నా చెవినిఁ బడినవి; ముందువెనుక లాలోచింపకయే ముచ్చటింపకుము; నన్ను రుక్మిణిగా భావింపకుము:—

వసం—(నోరునొక్కుకొనుచు) మంచిమాటాడితివే నిన్ను రుక్మిణితోఁ బోల్చుటయే ఆమెకు నీయందున్న గుణము లేమున్నవని నేనంత సాహసమున కొడిగట్టుకొందును? ఎవ్వరును జూరఁగొనని శ్రీకృష్ణుని ప్రేమామృతమును జూఱగొంటివి నీవు; మఱియుఁ గృష్ణుఁడు నీయింటిపాలికాఁపు! ఆమెకేమున్నది దర్శనమే దొరకదు!

కృష్ణు— [తనలో] ఈవసంతకుఁడు హేళనాపుగస్సరంబుగనే సత్యకుమాటిగాఁ బొడుచుచున్నాడు.

సత్య—[తనలో] నాకును, రుక్మిణికిని ఏవిషయమునందు సాటియున్నది? ఈవిదూషకుఁడు చెప్పినట్లు మన్నాథుఁడు నాచెప్పుచేతలలోనుందును; ఆమెకో దర్శనమో దుర్లభము (ప్రకా) వసంతకా! నీవు చెప్పినట్లు అచంచలప్రేమచే భర్తృహృదయంబపహరించిన దాననగుటచేతనే నాకు గర్వము మెండనియు, అతిశయమెక్కుడనియు నాసవతులు నన్నుఁ దూలనాడుచురు.

వసం—అదియుసత్యము.

కృష్ణు—[తనలో] రెండర్థములిమ్చునట్లు చక్కఁగాఁ సమాధా

నమిడినాడు; [పక్కకు] వసంతకా! ఈపాండిత్యమెప్పుడు నేర్చితివి?

వసం—యదువల్లభా! నీయుండనుండగా నాకుఁ బాండిత్యమున కేమికొదువ! నీతిశాస్త్రములు నీనుండియే గరపవలయును; ధర్మపథములు నీనుండియే తెలియవలయును; సత్యాసత్యములు నీనుండియే గ్రహింపవలయును; పాండిత్యము నీనుండియే పట్టుబడవలయును. పోరాటములు నీనుండియే నేర్చుకొనవలయును; చీవాట్లు; స్త్రీలోలత్వము గూడ నీచేష్టలనుండియే సేకరింపవలయును; మహాత్మా! శ్రీకృష్ణా! సత్యభామాధవా! నీవు సర్వశాస్త్రవేత్తవుగనుక, తద్వాసన నిన్నాశ్రయించిన నాకుఁ గొంతసోకుటలో నబ్బురమేమున్నది; నీవు సత్యాదేవితో సరసము లాడుట, ఆమెకుఁగోపము వచ్చినప్పుడు చల్లఁగా పాదములొత్తుట మున్నగునవి నేనును మాయింటికడ నామెకు మొదలిడితిని. నీకు ఫలితము చీవాట్లయినచో—నాకామెచేత చెప్పుదెబ్బలు!

సత్య—[ఇంచుక కోపముతో] బాపనయ్యా! సందర్భశుద్ధిలేకుండగా మాటాడుచున్నావు సుమీ; జాగ్రత నీయాటలు మా కృష్ణుని యొద్దనేగాని, నాయొద్ద సాగవు.

వసం—(గడగడ వడకుచు) అమ్మా! సత్యాదేవీ! త్రిలోకైకసుందరీ! మహాపతివ్రతా! రక్షింపుము—ఆగ్రహింపకుము అలతిపిచ్చుక పయిన బ్రహ్మాస్త్రమన్నట్లు, నీయాగ్రహమును నాపైఁ బ్రసరింపకుము. అదిగో చూడుము; నీప్రక్కనే నిలిచియున్నాడు. నిన్నును నీ యాగ్రహానుగ్రహములను భరించుటకు కృష్ణభగవానుఁడు!

కృష్ణ—[నవ్వుచు]వసంతకా! ఎంతటిభయ మభినయించుచుంటివోయి! [ప్రక్కకుఁజూచి) సత్యా! ఏమిది? నీసవతులు రుక్మిణీసమేతులై యిటువచ్చుచున్నారు. ఎన్నడులేని యీఆగమనమునకుఁ గారణమేమై యుండునో!

సత్య—(పరిక్కకుఁజూచి ముఖము చిట్లించుకొనుచు)వీరు ఎం దుకిప్పుడిచ్చటికి రావలయును?

వసం—మాయింటికి వచ్చిన చుట్టాలను మాయాబిడ యిదే రీ తిని సత్కరించును.

(అంత నళిని దారిఁతీయగా, ప్రవేశము—రుక్మిణి, మిత్ర విందా, జాంబవతి).

నళి—అమ్మా! సత్యాదేవి! కృష్ణభగవానుని సందర్శింపఁగోరి వచ్చిరట యీనీ సవతులు; అందుచేతవారి నిటకుఁ బ్రవేశపెట్టితిని.

వసం—చెలికత్తెగారికి గోడునకు కొదువలేదు; దేవిగారికంటె రెం డాకులెక్కువే చదువుకొని యుండవచ్చును.

సత్య—[తనలో] ఈపాడుచెలికత్తె యెందులకీ యంగనల నిట కుఁ దీసికొని రావలయును? ఏమో కృష్ణునిసంగతి నాకుఁ దెలియదని వీథిలోనుండియే పంపివేసి యుండవలసినది.

రుక్మి—నాథా! నమస్కారము. (సత్యతో) చెల్లెలా! కుశల మేగదా!

సత్య—ఆ నీయనుగ్రహ ముండ మాకేమిలోటు!

మిత్రి—నాథా! ప్రణామములు.

జాంబ—దేవా! నమస్కృతులు.

కృష్ణ—కల్యాణమస్తు! కాంతలారా! మీరు ముప్పురుఁగలసి స త్యభామాభవనమున కేతెంచుటకుఁ గలకారణమేమి?

వసం—ప్రభువువారి దర్శనముకొఱకు.

నళి—నీకెందుకయ్యా! బాపనయ్యా! పానకములోనివుడకవలె నడ్డుగాఁ బ్రసంగించుచున్నావు.

వసం—ఓసీ, నీవెవతెవే, పాదముఘండవలె నున్న మోము మే ము చూడలేదనియా, ముందునకు వచ్చి మాటాడుచున్నావు.

సత్య—నిదూమకా! స్త్రీలతోడి కలహామన్న నీకుచొరవ మెందు

వసం—అమ్మా! భర్తతోడికలహామన్న నీకెంతచొరవయో స్త్రీలతోడి కలహామన్న నాకును అంతియే.

మిత్రి—(తనలో) కుక్కకాటునకు 'చెప్పుదెబ్బవలెఁ జెప్పితివి

జాంబ—ప్రాణేశ్వరా! పట్టమహిషియగు రుక్మిణీదేవి కొండొక కార్యార్థమై నిన్ను దర్శింపవచ్చినది.

సత్య—(తనలో) అబ్బా, ఎంతగోడే! పట్టమహిషియగు రుక్మిణియఁట? కానిమ్ము పట్టమహిషిగారికిఁ దగినట్లు పరాభవంబొనరింతును

కృష్ణు—వైదర్భీ! నేఁడు సిహొనరింపఁదలఁచిన కార్యమేమి? నా వలనఁ గాఁదగిన దేదియో చెప్పుము.

సత్య—(కోపముతో) చెప్పినచేయుదువా?

మిత్రి—చేయుఁగూడదా? భర్తృప్రేమను నీవొక్కతె వేపాలు నకుఁబుచ్చు కొంటివా?

కృష్ణు—సత్యా! మాటవినుటకు ముందే యీపోరాటమెందుల కు? మీయొక్కొకఁ గావలసినదేదియో ముందుఁగనుఁగొననిమ్ము.

వసం—అక్కచెల్లెండ్రపోత్త దుగనక్కరలేదు.

రుక్మి—దేవా! రేపునాకుఁ బుట్టినదినము:

సత్య—నాధా! మరచితిని. రేపునాకు మెట్టినదినము.

వసం—అందఱు వినుఁడు. రేపునాకు గిట్టినదినము

కృష్ణు—(నవ్వుచు) నీవు బ్రతికియుండఁగనే, గిట్టినదినమెట్లగును

మిత్రి—నాధా! మనవతంతకుని మాటలోఁ దప్పేమిగలదు? రుక్మిణీదేవికి రేపు పుట్టినదినమన్నంతనే, నీయనుంగుపత్నీ మాత్సర్యముతో దనకు మెట్టిందినమనుచున్నది; లోకములోఁ బుట్టినదినముండునుగాని మెట్టినదినముండునా? అందులకే వసంతకుఁడట్లనినాఁడు.

కృష్ణు—వైదర్భీ! నీజన్మదినమును మహోత్సవపూర్వకముగా జరుపుదువా? చెప్పవేల?

రుక్మి—(సవినయముగ) నాథా! మీయనుగ్రహమున్నచో నన్నే జరుపుకొందును కాని, నోటినుండి మాటవెలువడుటకుముందే, నాప్రార్థనమును దేవరకు విన్నవించుకొనుటకుముందే, సత్యాదేవి నన్నడ్డుతగులుచున్నది.

సత్య—నిన్నడ్డుతగిలినచో నింత సేపీయుద్యానవనముననిలువఁబడఁగల్గుదువా? నాథునిట్లోఁ బ్రింగింపఁజాలుదువా.

జాంబ—ఏమే నీపొగరుబోతు తనము! ఎంతనాథునిస్వాధీనము చేసికొన్నను, మహాసాధ్వియతల్లి యగు నక్క గారివలె గర్వోక్తులనాడుదువా?

మిత్ర—ఉద్యానవనమున నుండ నీయకేమి చేయుదువు ఇంతగర్వముండరాదే!

వసం—చిన్ననాటి సామెత జ్ఞాపకమునకు వచ్చుచున్నది, పెరుగుటతరుగుటకొరకే.

కృష్ణ—(తనలో) వసంతకుఁడు సత్యకింతగల గర్వమునుగురించియే యీసామెతంజెప్పుచున్నాఁడు ఆమెకిఁ బెరుగుచున్న గర్వము తరుగకమానదని సూచన! అనఁగా త్వరలోనే సత్యభామా గర్వభంగము

సత్య—పాపముం జుట్టుముట్టిన పండచీమలవలెమీరునన్ను వేధింతురేల? నాతో దెబ్బలాడుటకా వచ్చితిరి.

జాంబ—మాకు వేఱుపనులేమున్నవి? ఉదయమున లేచి నీతో వాదులాడినఁ గాని మాకు మనసుండఁబట్టదు.

వసం—సత్యాదేవి యొక్క ఉపమానము బాగున్నది. తాను పాముఁట! అనఁగా విషయుక్తమని భావము. కాటువేసినఁ బ్రమాదము భద్రముగానుండవలయును.

సత్య—పాటుడా! నీకు నాయెడల నింతద్వేషమేల.

వసం—తప్పు; తప్పు, ఎంతమాట! తల్లీ! ఎంతమాట నిఖిలలో

కారార్యుండగు శ్రీకృష్ణుని దనచేతిలోఁ గీలుబొమ్మంజేసికొని యాడించుచున్న సత్యభామా దేవి గారియెడల నీముష్టి బ్రాహ్మణునకు ద్వేషమా, (మెల్లగా) ఉల్లిని నూరిభరింప లేము; త్రాగిభరింపగలమా?

రుక్మి—నాధా! జగన్నాథా! ఈతగవులాట మధ్యననలుసంగతి చెప్పనేలేదు.

గీ. రేవుపుట్టినదినమాట ♦ నేఁపురీరూఁగ
నుత్సవంబును జేయంగ ♦ నుత్సహించి
నిన్నుఁ బిలువంగ ♦ వచ్చితి నిప్పుడిటుకు
నెటులదయఁజూచెదో ♦ నన్ను నిర్ధచరిత!

జాంబ.—నాధా! రేపు మాయక్కగారి పుట్టుగదినమును బర్వదినముగఁ బరిగణించి, తగిన సన్నాహంబు లొనరించుకొనుచున్నాము. ఇన్నిదినములనుండి మాయెడఁ గనికరము లేకున్నను ఈసందర్భమునందయిన మాముద్దు సెల్లింపుము.

మిత్రి—ప్రాణేశ్వరా! నీప్రేమామృతము గాస్వాదించుటకు సత్యాదేవి కెట్టి హక్కుగలదో నీభార్యలమగుటచే మాకుఁగూడ నట్టిహక్కుగలదు నీవామెయందలి మక్కువచే మమ్ము మరచినను తిట్టినను గొట్టినను ఆమెభవనమును విడువకున్నను, కేబటిరోజున మాత్రము మాకు నీసేవాభాగ్యమును దయచేయుము.

రుక్మి—సోదరీమణులారా! సత్యాదేవివలె మీరుకూడ మాత్సర్యజాడ్యహతబుద్ధిం బ్రవర్తింపవచ్చునా? (కృష్ణునితో)

చ. సరసిజనాభ! నీదయిన ♦ సత్కృపఁగోరుచువేఁడుచుంటిన
న్నరయఁగ బ్రేమతోమదిని ♦ అన్యవిధంబుదలంపకుండ స
త్వరముగ నాగృహంబునకు ♦ వచ్చిమదర్పిత చందనాదులన్
బరువడిఁ గైకొందగదె ♦ భార్యను నీగతినాదరింపవే!

కృష్ణు—ప్రియసీ! నీజన్మదిన మహోత్సవంబునకువచ్చి నీవు సమర్పించు విందారగించుటకు నాకుసందేహము లేదు కాని.

వసం—కాని, అనగా మారుక్మిణీదేవికింకను భోగవడలేదు.

రుక్మి—నాథా! నీసందేహ మేమి?

కృష్ణు—(సత్యభామనయిపు చూడ్కులం(బసరించును.)

మిత్రి—నాథా! రుక్మిణీదేవి వేఁడికోలునకు మాఱుచెప్పుటమాని యామెపైపునకు దృక్కుల (బసరింతువేల?

కృష్ణు—మిత్రవిందా! నేనునుడివితినిగదా! మీయక్కయ్య ప్రార్థనము నంగీకరింతును కాని యంగీకరించుటకు ముందు మీరుసత్య భామయొక అనుమతిని బడయువలయును.

జాంబ—(ఇంచుకకోపముతో) ఏమేమీ నిన్ను రుక్మిణీసదనం బునకంపుమని సత్యభామాపాదములబట్టుకొని ప్రార్థింపవలయునా

వసం—(మెల్లగా) ఎవనికోసరము అవసరమును బట్టివసుదేవు డంతటివాడు గాడిదకాళ్లు పట్టుకొన్నాఁడు

రుక్మి—నాథా! సత్యాదేవియొక్క అంగీకృతిబడసినఁగానివచ్చు టకు నీకుపీలులేనియెడల నీవుచెప్పినచొప్పునామెచే ప్రార్థింతును అందు దప్పేమున్నది? అంతమాత్రమున నాకు గలుగు న్యూనత యేమున్నది. చెల్లెలా! సత్యా!

చ. జననదినంబు సేయుటకు ♦ సంతసమారయెను స్వాంతమందు నీ
యనుమతిలేనిదే యదుకు లాన్వయ సోముఁడునా మాధవుఁడు
పనుపును జెల్లజేయడఁట! వంతము ♦ సుంతయు లేక నెమ్మదిన్
బనుపుము నాగృహంబునకుఁ ♦ బ్రాణధవున్ వడి సత్యభామరో!

ఇన్నిదినంబులనుండియునాథుని నీవు స్వగృహంబున నిడుకొని సుఖించు చున్నావు నీవలె నీళ్లుంబూళ్లు మాకు బతిసేవాభాగ్యము గలుగకున్నను బర్వదినమగుట శేషాక్కరోజయిన మాకట్టి సుకృతమొసంగుము,

కృష్ణు—సత్యా! స్త్రీయక్క నిన్నుగోరుచున్నది. ఏమందువు?(

రుక్మి—చెల్లెలా! నాథునిబంపుము నాయుత్సాహమునకు భంగము కలుగనేయకుము.

సత్య— (కోపముతో)ఏమోనన్నడుగుచున్నావేమి?పిలుచుటకు ముద్దులపత్నివి కృవున్నావు వచ్చుటకాతడున్నాడు మధ్యనే నెవ్వతెను.

జాంబ—మేము మెత్తబడుచున్నకొలందియు నీవుబిరబిగియుచున్నావే

కృష్ణు—సత్యా! అక్కయ్యకోర్కి ననుమతించితివా?

సత్య—(కోపముతో) ఇదిగో; నన్ను పలుపలుమారులుప్రశ్నించనిలేదు చెప్పుచున్నానువినుము రేపునాకు మెట్టినదినము పిమ్మట మీయిష్టము! ఆమె పుట్టినదినమని యక్కడకే పోవుదురో లేక నాకు మెట్టినదినమని యిక్కడనే యుందురో! (చెలికత్తెతో) నళినీ సన్నాహములన్నియు జేసితివా?

నళి— ఆ పొద్దుటనే జరిపితిని.

వసం—(తనలో) ఓసి సిగతరగా ఎంతమాయలమారివే సత్యభామగారికి మెట్టియుండగా నీవు ప్రొద్దుటనే సర్వసన్నాహములు చేసితివా? ఇందులకే మగవాడుబొంకిన దడికట్టినట్లును ఆడుదిబొంకిన గోడపెట్టినట్లు నందునందురు!

జాంబ—(సత్యతో)ఇంతకు నీయభిప్రాయ మేమే!

సత్య—అభిప్రాయము కేమున్నది. రేపునాకు మెట్టినదినముగదా పిమ్మట కృష్ణునిచిత్తము.

రుక్మి— చెల్లెలా! యుక్తాయుక్తవిచారములేకపలుకదగునా.

సీ. నిఖనాథుండైన సిరజాతుండెకదా!

నాథునునాథుండు ♦ నాతిమిన్న

అతనిప్రేమను నీవు • నభిలషించెడిరీతి
నభిలషింపఁగనే • నునబ్బురంబె?
భర్తృసేవాభాగ్య • పటిమనీసామ్ముగా
గుత్తకొంటివె నీవె • కోమలాంగి
భర్తనుదర్శించి • మతెన్సథమునకు ర
మ్మనిపిల్వఁదగనో కో • మలిత, నేను
గీ. వానిప్రేమలో, సేవలో • భాగ్యమునను,
కష్టసుఖముల యందును • కాంత, నేను
వంచుకొనలేదె నీవలె • బాలుచెపుమ?
ఏలకలిగెను నీకిట్టి • యీర్ష్యమదిని.

జాంబ—సత్యా! నీకింతగర్వముతగదు; నాథునకు నీవెట్టిసతివో మేమును. అట్టిసతులమే అతనియెడల నీకెట్టిగౌరవాభిమానములుగలవో మాకుఁగూడనట్టి హక్కుగలదు అట్టిచో నీమాత్రపు కోరికరుక్మిణీదేవి కోరుటకుఁదగదా?

మిత్ర—అమెముద్దును జెల్లించుట సత్యా! నీకు ధర్మముస్వాతిశయమునుదురభిమానమునుసపత్నీమాత్సర్యమునువిడిచిపెట్టుము.

కృష్ణ—సత్యా!
ఉ. ఎన్నఁడుఁగోరలేదుగద • యీదినమందున నీదుసన్నిధి
మన్ననవేఁడుచుండెఁగద • మానినిరుక్మిణి నన్నుఁబంపఁగా
కన్నననామె కోరికను గాదనఁబోక అను గ్రహంబుతో
నన్నులమిన్న తీర్పఁగదె • ఆదరమొప్పఁగ నెల్లవారికిన్.

సత్య—(కోపముతో) పట్టపుదేవిగారు వచ్చిపిలిచినప్పుడు వెల్లవలదని నిన్ను త్రాళ్లచేఁగట్టితినా కొరడాలతో గొట్టితినా దారికడ్డుగాని లువబడితినా? ఒక్కరుక్మిణియింటికేకాదు ఎక్కడెక్కడికిబోవలెనని యున్నదో పొమ్ము అందులకు నాయంగీకారముతో బనియేమున్నది నాకర్మ

మున నేనుబోయెదను రావేనళినీ! (పోఁబోవును.)

కృష్ణు—(వారించుచు)సత్యా!సత్యా! నీకింతయాగ్రహ మెందుల కీదుడుకుఁదనమోదులకు ప్రేమపాశముచేతనీవునన్ను బంధించుట చేతనే గదా వీరునన్ను వచ్చి పిలుచుచుండగాఁబోవుటకు సాహసింపలేకున్నాను రుక్మిణీదేవితన కోరికను వెలిబుచ్చినపుడేమంటిని సత్యకుసమ్మతంబయిన నాకునా సమ్మతమేయంటిని ఇంకనునీకికోపమేల?

జాంబ— అబ్బా! ఎంతటిజిత్తులమారివే నీదగ్గర నక్క టక్కులున్నవి వగలమారిమొగలమొక్క ప్రాణేశ్వరుఁడు మెత్తబడిబ్రతిమాలుట యెన్నడో, ఈమెబ్రదబిగియుటయునటేయున్నది.

వసం—లోకనాథుండగు కృష్ణభగవానుడే భార్యాకరాధీనపాంచాలిమై యుండగా నింక మాయాబిడకునేనులొంగిపోవుటలో నాశ్చర్యమేమున్నది హేమాహేమీలుకొట్టుకొని పోవుచుండగా వెంపలతుప్ప నాదారేమన్నదఁట?

కృష్ణు—చెలికాఁడా! వసంతకుఁడా! నిన్ను మధ్యవర్తిగా వీరి తరవు ననేనుగోరుచున్నాను. విను; సంగతియంతయు బూర్తిగా నీవు వినుచున్నావుగదా! నాకుఁ గర్తవ్యమెరిగింపుము, రుక్మిణీయొక్క కోరిక నీడేర్చుటా? సత్యాదేవియొక్క పట్టుదలనుబాటించుటా? ఈరెండింటిలో నేదియుక్తమో చెప్పుము.

రుక్మి—(బ్రాహ్మణోత్తమా! నిష్పాక్షికబుద్ధితో నీవుచెప్పిదానికి నేనంగీకరింతును.

వసం—ఓరిదేవుఁడా! చచ్చితిని. (తనలో) అడకత్తెరలోచెక్క వలెనయిదినాబ్రదుకు! ముందుకుఁబోయిన నుయ్యి వెనుకకువచ్చిన గొయ్యి! అటుమహాపతివ్రత భక్తురాలు రుక్మిణి ఇటు గయ్యాలి సత్యభామ! (ప్రకా) కృష్ణా! ఎవరియింటఁబుష్కలముగాఁ బప్పుదప్పళములు, పిండివంటలు క్రొత్తపదార్థములు చేయఁబడునో వారియింటికేఁగుము.

కృష్ణు—(నవ్వుచు) వయస్యా! నీబుద్ధి పోనిచ్చుకొంటివికాదు, నీవుభోజనప్రియుఁడవగుటచే నందఱునంతియే యనుకొంటివా? అవకతవక సమాధానము-బమాని చక్కఁగాఁజెప్పుము.

వసం—అట్లయినరుక్మిణీదేవి యిం—

సత్య—[అర్థోక్తిలోనేగఁ భీరముగా] ఆ ఏమనుచున్నావు?

వసం—ఏమియులేదు. సత్యభామ యింటికి—

జాంబ—(సంజ్ఞచేయుచు) వలదనుము.

వసం—అబ్బా? కృష్ణా ఇందులకే పెద్దలు ఒక్కభార్యతోనే కాలము వెళ్ళబుచ్చుమందురు అది మాని యింతమందిని దెచ్చిపెట్టుకొని యిరుకునఁబడి, చెప్పుచెప్పనేమి చెప్పుదును.

అందఱు— (పకపక నవ్వుదురు)

వసం—అయినఁజెప్పుచున్నాను వినుము; పిలుచుచున్న రుక్మిణీదేవియింటికివద్దు—వలదనుచున్న సత్యభామ యింటికడ నుండవద్దు పోయిగా మాయింటికివచ్చి, పచ్చికందిపప్పు, క్రొత్తావుపిండి, క్రొత్తబియ్యము, గుమ్మడికాయ దప్పళము, బచ్చలకాడకూర మున్నగునవి నేకరించి, నల్లులతోఁగూడిన పాత నులకకుక్కి మంచముమీఁద మూడంకె వేసికొని పండుకొనుము.

రుక్మి—(నవ్వుచు) పారుఁడా! చక్కఁగా చెప్పితివి. పిల్లియుఁబిల్లియుఁబోరాడి, రొట్టెముక్కను కోతికి సమర్పించినట్లు చేయమనుచున్నావా? బాగుబాగు! (తెరలో గానము)

కృష్ణు—(తనలో) నారదుఁడు కాఁబోలు వచ్చుచున్నాఁడు. కానిమ్ము వీనివలనఁ గార్యసాఫల్యమగును, సత్యాదేవికి గర్వపరిహారము వీనిమూలమునఁ జేయింతును (ప్రకా) కాంతలారా! బ్రహ్మమానసపుత్రుఁడగు నారదమహర్షి వచ్చుచున్నాఁడు. ఆతఁడీ వివాదుఁ బరిష్కరింపఁగలఁడు;

(అంతనారదుఁడు ప్రవేశము)

కృష్ణు—నారదా! రమ్ము తరుణమున కరుదెంచితివి.

నార—దేవాదిదేవా! సవతుల పోరాటమున నన్నుఁ బ్రవేశ పెట్టెదవా?

కృష్ణు—[నవ్వుచు] పోరాటములకుఁ బుట్టినిల్లవుమవు గదానీవు! ప్రకృతాంశమును వినుము. రుక్మిణీదేవికి రేపు పుట్టినదినమట!

వసం—[అర్ధోక్తిలోనే] సత్యభామాదేవిగారి కదేసమయమున మెట్టిన రోజఁట!

కృష్ణు—వసంతకా! ఒకక్షణము నీవూరకుండుము (నారదునితో) అందుచేతనామె తన సవతులతోఁగూడ నిటకువచ్చి నన్ను రేపొక్కదినము మాత్రము తన యాతిధ్యమును స్వీకరించుటకు రావలసినదని కోరుచున్నది. సత్యకు సమ్మతంబయిన నాకభ్యంతరములేదని నేను చెప్పగా నామె సవినయముగ సత్యనే ప్రార్థించినది కాని, యేలకో సత్యనన్నుఁ బోనిచ్చుట కంగీకరించుటలేదు; ఇపుడు నేనేమి చేయువలయునో నాకుఁదోచుటలేదు. కర్తవ్యతామూఢుండనగునా కుపాయంబు చెప్పుము.

సత్య—(తనలో) ఈజగడాలమారి తప్పకుండ, రుక్మిణీ పక్షము ననేవలంకును. (ప్రకా) నాధా! చాలుచాలు! ఈమధ్యవర్తిత్వము! నీ కిష్టమున్నచోటికి నీవుపోవచ్చును. ఈమాత్రమునకై ఇంత రంపారాట మేల? నేనేపోయెదను.

(నిష్క్రమించును—సఖిని ఆమెననుసరించును)

నార—(నవ్వుచు) మహాత్మా!యదువల్లభా! సర్వజ్ఞుండవగు నీకుఁ జెప్పవలసిన దేమున్నది?

సీ॥ భక్తిపాశముచేత • బంధింపఁబడునీవు
అన్యపాశములకు • నడలుదొక్కొ

భక్తి ధనంబుచే ♦ వశ్యుఁడవగు నీవు
కలధౌతములకెందుఁ ♦ గదలుదో కో
భక్తి విద్యలకయి ♦ ముక్తి నొసఁగునీవు
పరవిద్యలనుజూడఁ ♦ బడుదువో కో
భక్తి తత్వంబుచే ♦ బాధదీర్చెడినీవు
శృంగారరసమునఁ ♦ జిక్కుదో కో
గీ. అసమనవనీత మృదులభ ♦ క్తాళిహృదయ
చోరుఁడవు నీవు భక్తిమైఁ ♦ గోరునిన్ను
వారిదఱిఁజేర్పకుందువే? ♦ వారిజాక్ష
ఈవెఱుంగనిదున్న దే? ♦ యెంచిచూడ?

కృష్ణు—(నవ్వుచు) నారదా! నీవు వచించినట్లు నేను భక్తజనాధీనుఁడనుగాని, భార్యాధీనుఁడను గాను; నిశ్చల భక్తితో నన్ను సేవించు రుక్మిణియొక్క వాంఛితం బీడేర్చెదను.

నార—(తనలో) అయినసరిక నాకుఁ గావలసినదేమున్నది?

గీ. వాసుదేవుండు రుక్మిణీ ♦ భవనమునకు
నేఁగినంతనే నాయత్న ♦ మద్ధగతిని
సఫలమయితీరు, నింద్రాణి ♦ సంతసింప
సత్యకుంగల గర్వమ్ము ♦ సమయఁజేతు।

రుక్మి—నాథా! సత్యయాగ్రహించి వెళ్ళిపోయినది; ఇఁకనేనేమి చేయుదును ఎంతో వినయముగ నామెనుఁ బ్రార్థించితినిగదా! ఆమెకెంత పట్టుదల యొందులకో!

కృష్ణు—కాంతా! ఇదే నేను నీభవనమునకు వచ్చుచున్నాను రుక్మిణీసత్యభామలకుఁగల తారతమ్యమును బ్రకటించుటకై యిట్టి నాటకమాడితినిగాని, భక్తురాలవగు నిన్నుఁ దిరస్కరించి, నీకోర్కెను గాదందునా?

రుక్మి—మహాభాగ్యము!

వసం—(తనలో) అందిన,జుట్టు, అందకున్న, గాళ్ళు మాకృష్ణునితోడి సంగతి!

రుక్మి—నారదా! మహర్షిచంద్రుండవగు నీవు తరుణమున కరుదెంచుటం జేసి, నామనము హర్షించు చున్నది. నాథునితోఁబాటు నీరుకూడ మద్గృహంబునకు విచ్చేయుదువుగాక! బ్రాహ్మణోత్తమా! వసంతకా! నీవునరుదెంచి గృహపావనము సేయుము.

వసం—ఈపూఁటనాకు శకునము మంచిదే! విందారగింపఁబోవుచున్నాను.

జాంబ—ప్రాణేశ్వరునకెట్లోయను గ్రహముఁకలిగినది.

మిత్ర— సత్యభామ వెళ్ళిపోవుట చేతను, సాహసించివచ్చుచున్నాడు.

కృష్ణు—ఇఁకకాలయాపన మెందులకు రండుపోవుదము.

(అందఱునిష్క్రమింతురు)

రెండవరంగము—సత్యభామా భవనప్రాంగణము

(ప్రవేశము—నళిని.)

నళిని—(తనలో) అహా! నాథుఁడన్న నీసత్యభామకేమాయింతమక్కువ నిన్న రుక్మిణీదేవి గృహమునకు దనమాట నిరాకరించి పోయినాడని వినుటమొదలు కంటికి మంటికి నేకధారగా గార్చుచు విలపించుచున్నది నిజము చెప్పవలసివచ్చిన దప్పీమెదే! అతఁడీమె యందగౌరవముంచినపుడు తాను గాపాడుకొన్నది కాదు ఇపుడారవ్వంత మొుగ్గుతీరి. నది కాని వేయేకమాట కృష్ణుఁడు మాత్రమీమెను విడిచియుండఁగలఁడా తిట్టినను గొట్టినను గూడ సత్యభామ నాతఁడుచూడకుండనుండలేఁడ నేఁటి మాపో రేపు మాపో తప్పక రాగలడు అంగమాత్రమునకై యీమెకింతదుఃఖ మెందులకు ఇంత యీవేదన యెందులకు! నేనయిన

చో దిరిగి వెదకుకొందు వచ్చినను దలచియుండను వట్టి గోలగావున స
త్యభామ తనకు పరిభవము జరిగినదని భ్రమించి పరిభవించుచున్నది
ఇంక నేఁబోయి నశయనాగారమున దుఃఖించుచున్నయామెనూరడించెదను.
(నిష్క్రమించును)

తెర పడును.

మూఁడవరంగము—సత్యభామా మందిరము.

(దుఃఖితయగు సత్యభామ—నళిని ప్రవేశము)

సత్య—హా! కృష్ణా! కృష్ణా! ఎట్టిమోసగాఁడవు! ఎట్టి మాయలాఁడవు. ముల్లోకములందు వెదకిచూచినను నిన్నుఁబోలిన దొంగ, నీవంటివంచకుఁడు వేరొకఁడుండఁడుగదా! సత్యా! సత్యా! నీవే నాప్రాణాధికవు; నీకు నేదాసుఁడను; నీచెప్పుచేతలలో మెలంగుదును అనిపలికి నక్కటక్కులంజూపి నన్ను అమాయకురాలనగునన్ను నిష్కళంకహృదయనగు నన్ను వంచించితివి. నీవు సత్యను వచించెడిపట్ల పయోముఖ విషకుంభమవు! తృణాచ్ఛాదితకూపమవు! గోముఖ వ్యాఘ్రమవు! అక్కటా! బేలనై గోలనై నీచేత వంచింపఁబడి, నీమాయజాలమునఁ జిక్కుకొని నేఁడు పరిభవింపఁబడితినిగదా! అయ్యో! నీవు నాయెడల వ్యక్తపఱచిన ప్రేమ=
శయనాగారములోఁ బలికిన వినయ గర్భితవచనములు—నయగారము
లు—మందహాసములు—శ్రీఁగంటి చూడ్కులు, సర్వము వ్యర్థములే
నా? నిజముగ నీవునన్నుఁ బ్రేమింపలేదా? అక్కటా! నేనునీప్రేమసారధి
దేవతను గానా? నాకంటె నెక్కుడు మక్కువజూపునందకత్తెలు నీకున్నా
రా? సత్యభామా విధేయుఁడు నందనందనుండనుమాట రిత్తయేనా?
నేను మోసపోయితినా? (కొంచెము ఆగి) అయ్యో! కృష్ణా !
కృష్ణా ఆవేదనయధికమగుచున్నది. ఆందోళన మతిశయించుచున్నది,
పరితాపము ప్రబలుచున్నది. ఇంక నాకు గతియేమి? నన్నోదార్చువారె
వ్వరు; [దుఃఖించును]

నళిని—దేవీ! ఊరడిల్లు మూరడిల్లుము; నీనాథుడు విందారగిం
చి తిరిగి త్వరలోనే రాగలఁడు.

సత్య—అయ్యో, చెలీ! నేనెట్లూరడిల్లఁగలను? మన్నాథుఁడు
త్వరలో రాఁడనువిచారముకాదు నాహృదయము నావరించినది, పట్టుద
లవచ్చినపుడు, పరీక్షా సమయమయినపుడు, సవతివచ్చి పిలిచినపుడు
కృష్ణుఁడెందుకు నన్నుఁ దృణీకరింపవలెను. ఆరుక్మిణి నాకుఁబరమశత్రు
వుగదా: ఆమె కోరెనని యెందుకు మన్నింపవలయును? నామాట యం
దులకుఁ గాదనవలయును; వాసుదేవుఁడా పాపాత్మురాలింటికిఁదక్కమతి
యేగృహాంబునకేగినను నాకు సమ్మతమేగదా! ఆమె యింటికిమాత్ర
మే వెళ్ళవలదని శాసించితినిగదా! నన్ను ధిక్కరించి యామెభవనోన్ము
ఖుండగుటచే నాకెట్టి పరిభవము ఘటిల్లినది! అబ్బా! నాకు సంభవించిన
యీ పరిభవదావాగ్ని హృదయము నంతకంతకు ప్రజ్వరిల్లుచున్నది.
ఇఁక నేనేమిసేయుదును! నేటినుండియు నాబ్రదుకెంతచులకనయయినది!
సవతులలోనిఁక నన్నుదలయెత్తుకొని తిరుగనిత్తురా! అసలే, నాథునిస్వా
ధీనమొనరించుకొంటినని వారికి ఈర్ష్య, కాని, అదనుగనఁబడమి, నాథుని
పరిపూర్ణానురాగము నాయందేయుండుటచేత, వారింతవరకు మిన్నకుఁ
డిరి. కాని యిప్పుడో పగదీర్చుకొందురు, గేలిసేయుదురు. ప్రత్యక్షము
గతూలనాడుదురు. అబ్బా! దుర్భరము! ప్రాణముఁబోయిన బోవుగాక
మానము పోయిన మనుఁగడయేల చెలీ! నళినీ! విషము పతి తిర
స్కృతనగు నేనింక ప్రాణములతో నుండఁజాలను తనుత్యాగమేయిప్పట్లు
నాకు శరణ్యము విషముంగ్రోలి తనువుందొరఁగి యీయుపమానమును
బోఁగొట్టుకొందును.

నళి—అమ్మా! నీకింతయాత్రమేల! సాహసముదుగుము జగన్నా
థుండగు కృష్ణుఁడు సత్యభామా విధేయుఁడని లోకమున కీవఱకే తెలిసి
యుండఁగా నేఁడు రుక్మిణీ విధేయుఁడనుమాట యెట్లుపొసఁగును? పరిపరి

విధముల దీనాలాపములతో బ్రార్థించుచున్నదని కనికరించి కృష్ణుఁడు రుక్మిణీ సదనమునకు బోయినమాట వాస్తవమే! అంతమాత్రము నీచేత వానికి నీయందను రాగములేదని కాని, నీకుఁ బరిభవము ప్రాప్తించినద నికాని తలంచుట పొరఁబాటు!

(తెరలో గానము)

సత్య—గానము వినఁబడుచున్నది; ఆవచ్చువాఁడెవఁడు?

నళిని—(ముందున కేఁగి) అమ్మా! ఇంకెవరు! కలహాశనుఁడు నారదమహర్షి!

సత్య—నాథునితో గూడ రుక్మిణీసౌధమున కేఁగిన యీపోరో గిరముతి డి పోమరల నిమ్మోడకెందులకో

నళిని—అమ్మా! నారదుఁడు మనకెల్ల వేళలయందు నుపకారి యేయని విశ్వసింపుము. నాఁడు పారిజాతమును నీవుపొందుట కీమహాత్ముఁడే గదా కారకుఁడు!

(అపుడు నారదుఁడు ప్రవేశము)

సత్య—మునిచంద్రమా! నమస్కారము!

నార—వాంఛిత ఫలప్రాప్తిరస్తు!

సత్య—నారదా! నేఁడునీకుఁదీరని సంతాపము దాపురించినది.

నార—అమ్మా! అదేమి! నీవట్లనుచున్నావు!

సీ. లోక రక్షకుఁడైన ♦ శ్రీకృష్ణు నంతటి
వాని కర్ధాంగి వై ♦ వాసిఁగాంచి
కల సతీపత్నులయందు దలమానికమిము పోల్కి
గ్రాలుచు గీర్తిని ♦ గాంచిమించి
సద్వంశ తిలకుఁడౌ సత్రాజి తంతటి
ఘనునకు బిడ్డవై ♦ ఘనత నంది
సర్వశ్రేయంబులు ♦ నంతరిల్లఁగఁబ్రీతి
జెలికత్తియలు కొల్వ ♦ మెలఁగు చుండి

గీ. మకుట మణిగణ • దీధితుల్ పర్వుచుండ
మనుచునున్నట్టి నీకేడ! • వంతయేడ!
సూర్యచంద్రులు గతిఁదప్పి • సోలిపడిన
నీకు సంతాపమును గూర్ప • నెవ్వఁడోఁవు?

మఱియు బతిసంపూర్ణముగా నీకువశ్యుఁడుగదా!

సత్య—(కన్నీరుతో) అక్కటా! నారదా! ఎఱిఁగియుండియు మీరునన్నిట్లు దెప్పివుత్తురేల? మీవాక్యమగ్నిహోత్రము నంబడిన యాజ్యమువలె నామనసును బ్రేరేచుచున్నది కదా!

నార:—(తనలో) అగ్ని హోత్రములో రాజ్యమింకను బడలేదు; పడినపిమ్మట దేవిగారికి గర్వభంగము తప్పదు (ప్రకా.) అమ్మా! అదేమి? నింతాఁగా మాటలాడు చున్నావు? పతినీకువశ్యుఁడనినే నెరింగితిని; అన్యము నేనేమెఱుంగుదును?

సత్య—నారదా! పతినాకుఁ బరిపూర్ణము గానశ్యుఁడాయెనా, నిదాగమున నదీప్రవాహమెట్లుండునో, నీవాక్యమునందు సత్యము నంతియే!

నార—అమ్మా! నీవు కేవలము బేలవు; గాకున్న నాథుండు నీకు వశ్యుఁడుగాఁడా? శ్రీకృష్ణుఁడు సత్యభామాధీనుడని లోకములెల్లఁ జాటుచుండఁగా వినుటలేదా? అంతవఱకు పోనేల? ముంజేతి కంకణమున కద్దమెందులకు? నీయందు కృష్ణునకు మక్కువ మిక్కిలియగుటచేతనే గదా నిన్న మొన్న పారిజాతమును దెచ్చి నీకు సమర్పించినాడు.

నళిని—దేవా! మాదేవి యెంతచెప్పినను వినక, తను త్యాగమొనరించుటకు సిద్ధపడుచున్నది.

నార—అన్నన్నా! అంతసాహసమెందులకు?

నళిని—మునీశ్వరా! పతి తిరస్కారమే మాదేవి సాహసము నకుఁ గారణము;

నార—(తనలో) నాయాశయ మీడేరుటకుఁ దరుణము చిక్కినది. (ప్రకా) సత్యభామయే భర్తృతానుతిరస్కృతనని తలంచు చుండుటవింతయే.

నళిని—మునిశేఖరా! మాదేవికిఁ గల యీయారటమును దగ్గింప వలయుపను. తిని వశీకరించుకొను నుపాయంబొండు చెప్పవలయును.

సత్య—(ఆతురముతో) ఆఁ; నళినీ! చక్కఁగా జ్ఞప్తికిఁ దెచ్చితివి. (నారదునుద్దేశించి) మునిపుంగవా! అఘటనా ఘటనాసమర్థుండగు బ్రహ్మదేవునకీవు పుత్రుఁడవు, లోకత్రయ సంచారివి. నీవు చొచ్చిచూడని తావుగాని, యెఱుంగని విషయములుగాని లేవు ఇప్పట్ల నన్ననుగ్రహించి భర్తను స్వాధీనపరచు కొనుటకు మార్గమెఱింగింపవేని మరణమే నాకు శరణ్యము.

నార—(మందహాసముతో) సాత్రాజితీ! నీవిపాటి కార్యమునకై మరణింపనక్కఱలేదు భర్తను బరిపూర్ణముగా వశము చేసికొనుటకు మార్గము నాకు దెలియును అద్దానిని నీకు జూపుదును కాని యవలంబింపలేవేమో!

సత్య—నారదా! నీకట్టి సందేహమువలదు నాయందు దయయుంచి యదేయో శీఘ్రముగఁజెప్పుము వినుటకు కుతూహల మధికముగు చున్నది.

నార—"పతివశీకరణవ్రతము" నియు "ఇష్టపతివ్రత" మనియు బిలువబడు నొకవ్రతముగలదు అద్దానినాచరించిన స్త్రీలు భర్తలను దమకు సంపూర్ణవశ్యులుగా జేసి కొనుటయే కాక సౌభాగ్యముతో నాద్యాంతము సుఖసంపదలతో దనరుచు బరమపతివ్రతామ తల్లులను ప్రఖ్యాతిఁగాంతురు.

సత్య—మహాత్మా! నేను ఆవ్రతమును దప్పక ఆచరించి తీరెదను అయ్యదియెంతకష్టమయిన గానిమ్ము శ్రీకృష్ణునివశము చేసికొను

ట పరమపతివ్రతయని ప్రఖ్యాతిబడయుట ఈరెండేనామదినున్న కోరికలు కడుంగడు దుష్కరము.

నార—(సందేహ మభినయించుచు) సత్యభామా! ఆవ్రతము

సత్య—నారదా! అట్లందువేమి?

చ. అతులితకష్ట దాయకమ ♦ టంచును నీవు వచించినంత నా
వ్రతమును చేయమానుదునె? ♦ భర్తను గృష్ణుని వశ్యమానటల్
సతతశుభాన్వితం బగుచు ♦ సౌఖ్యమొసంగుచుఖ్యాతి గాంచుటల్
వ్రతమున నాకుఁ జేకురిన ♦ భద్రముగా నొనరింతు వేడ్కమై!

నార—(తనలో) పిట్టవలలోఁ దగుల్కొనినది [ప్రకా] అమ్మా! నొక్కినొక్కి యడుగుచున్నావు చెప్పకున్న నీకాగ్రహమొదవును, చెప్పినఁ జేయుట కష్టము. ఎట్లు? సరియే ఇకదప్పదు వినుము ఒకశుభముహూర్తమునాఁడు భర్తకుఁదలంటినీళ్ళుపోసి, క్రొత్తబట్టలు గట్టఁజేసి, యుత్తమబ్రాహ్మణు నొకనిం బిలిపించి సముచితదక్షిణాదులతో వానిఁ బరితుష్టుంజేసి, వానిని దానముసేయవలయును.

నళిని—ఎవనిని?

నార—భర్తను.

సత్య—(హేళనాపురస్సరముగ) బాగు బాగు! ఇదియేమి నారదా! హేళనకిది సమయమా? భర్త్రనురాగమువడయఁగోరి, భర్తను దానమొనరింపవలయునా? సెహబాస్! ఏమివ్రతమయ్యా!

నార—అమ్మా! నీకంతతొందరయేల? నేను చెప్పుదానిని బూర్తిగా వినుటకుముందే తాటాకులు గట్టనారంభించివా? అట్టిదానవునన్నుం దుల కడిగెదవు?

సత్య—ఏమో, భర్తను దానము సేయవలయుననగానే యట్లంటిని. చెప్పుము.

నార—పిమ్మట నాభర్తను దులయందిడి తూచి వానికి సరితూ

గు సువర్ణాభరణములను వానితోఁబాటు పారిజాతమును బలికిమారుగా దానముసేసి, పతిని ప్రతిగ్రహింపవలయును.

సత్య—(సంతోష మభినయించుచు) అయిన నిఁక నేమి? గెల్చితినన్న మాటయే! నారదా; భర్తనుదూచి, యంతేబరువుగల ధనమును దానముసేసి, భర్తను ప్రతిగ్రహింపవచ్చునని కదా నీవుచెప్పితివి.

నార—అవునంతియే! కాని, భర్తతోసరితూగు భాగ్యములేకున్న ప్రమాదము సంభవించును.

సత్య—(సగర్వముగా)

గీ. ఒక్కకృష్ణునే గాదయ్య; • యుర్విఁయుండు
శతసహస్రకృష్ణులకును • సరిగఁదూఁగు
భాగ్యముండెను నాదగు • భవనమందు;
ఇంకవ్రతమొనర్పఁ గనున • డ్డఁకిలేదు;

నార—అమ్మా; యీనాసూక్తి వినుము; భర్తనుదాన మిచ్చుటయనఁగానే సంతోషముగాదు; ప్రతిగ్రహించుటకు భర్తతోఁదుల దూఁగు భాగ్యమవసరము అయ్యది కుంటువడెనేని, నీమగఁడు నీకుదక్క అది యోజించుకొనుము. నొక్కి వక్కాణించుచున్నాను నేనాసంగతి పిమ్మట నీయభిమతము,

సత్య—నీకాసందియం బణుమాత్రమునయిన నక్కఱలేదు. నారదా నాభర్త నానాదేశరాజన్యులను నిర్జించి తెచ్చిపోసిన మణిగణములు గదులలో కుప్పలుగఁ పడి క్రుళ్ళుచున్నవి. నాతండ్రి నాకిడిన ఆభరణములు లెక్కకు మిక్కిలిగనున్నవి. అట్టియెడ నొక్కకృష్ణుని దూచుకొనలేనా? (మెల్లగ) నారదా! నానాధుని దానయుపుచ్చుకొనుట కర్హుఁడగు బ్రాహ్మణోత్తముఁ డెవఁడు?

నళిని—దేవీ! కొండను దలక్రిందఁ బెట్టుకొని రాళ్ళకై వెదకు నీ

తెలివి నేమనవలయును? బ్రహ్మమానస పుత్రుఁడగు నారదునికంటెఁ బవిత్ర బ్రాహ్మణుఁడెవఁడు?

సత్య—ఆ; చెలీ బాగుగాఁజెప్పితివి; మన్నాథుని దానము వట్టుట కిమ్మహాత్ముఁడే అర్హుఁడు. (నారమునితో) మునిపుంగవా; నీవు చెప్పిన చొప్పునఁ గార్యమును నిర్వహింతును. పూతచరిత్రుండవగు నీవే నాధుని గ్రహించుట కర్హుఁడవు. ఇందులకు నీవు సమ్మతింప వలయును. ఏమందువు?

నార—అమ్మా! ఏమనఁగలఁ వాడను; నీమాటకుఁ గాదనిన నీవూరకొందువా?

సత్య—అయిననిఁక నేను సన్నాహమున నుండెదను; శుభముహూర్తసమయమునకు సరిగా నీవిక్కడ నుండవలయును. నాధుఁడు రుక్మిణీ గృహమునుండి యరుదెంచుటే తడవుగా నంగీకృతించబడసెదను.

నార—అయిననేఁ బోయివచ్చెదను.

సత్య—మంచిది; నీఅనుగ్రహముచే సత్యభామ తనకోరిక ఈడేర్ప సంకల్పించుకొన్నది.

నార—(ముందుకి వచ్చి తనలో) నీయాగ్రహముచే నారదుఁడు తనకోరికను నెరవేర్పఁగడఁగినాఁడు. ఆహా ఇఁకనాకు గావలసినదేమున్నది? నాకుఁబరమానంద భరితమే

గీ. సత్య, వ్రతమునుజేయంగ ♦ సాహసించె;
పతినిఁదులఁదూపఁ గోరెనే ♦ పడఁతిమిన్న
కోటిబ్రహ్మాండములు దన ♦ కుక్షినున్న
వాసుదేవుండు తూగుట ♦ భ్రాంతిగాదె;

గీ. గర్వభంగమ్ముతప్పదు ♦ కాంతకిపుడు
ముదము నందకమానను ♦ మదినినేను

పారిజాతమ్ము గొనిపోయి • స్వర్గమందు
మగిడి స్థాపింతు నింద్రాణి • ప్రమదమంద.

(నిష్క్రమించును)

సత్య—నళినీ! రమ్ము; మనముపోవుదము నాథుఁడెప్పుడు రుక్మిణీ సదనమునుండి మగిడి యిటకువచ్చునో కనిపెట్టుము. ముందుగా నాకుఁ దెలియఁజేసినచో నేను అలుక నభినయింతును.

నళిని—దేవీ! పావకాశముగా కర్తవ్య నిర్ధారణ మొనరింతము.

సత్య—పోవుదము.

(ఇరువురు లోనికేఁగుదురు)

తెరపడును.

ద్వితీయాంకము సంపూర్ణము.





ఓం.

శ్రీకృష్ణతులాభారము.

తృతీయాంకము.

మొదటిరంగము—సత్యభామామందిరము.

(ప్రవేశము శ్రీకృష్ణుఁడు)

కృష్ణుఁడు—(తనలో) సత్యభామ నేఁడలుకఁబూని శయనాగారమునఁజేరియుండనోపును! ఆహా! ఈమెమోహితయవివేకముగఁ బ్రవర్తించినది, జగన్నాథుండను, సర్వసాక్షిని, భక్తసులభుండను నగు నన్నుఁ దాను, ఐహికంబగు ప్రేమచే బాధింపఁగలిగితినని తలంచి మురియుచున్నది. నిశ్చలభక్తినే ఆరాధనముఁ జేసి ముప్పొద్దుల నన్ను సేవించుచున్న రుక్మిణీదేవికిని ఈమెకును హస్తిమశకాంతరముగలదు. కానిమ్ము నారదుఁడెత్తినయెత్తు విచిత్రముగనున్నది. ఆతఁడిప్పుడేవచ్చి నాకు సర్వం బెరింగించి, పోయినాఁడు. ఈ పన్నుగడతో సత్యకు గర్వభంగము గాక తప్పదు; నిత్యానందప్రదాయకంబగు నిర్మలభక్తి యామెతోఁగూడ నుదయింపవలెనన్నమున్ముందు గర్వపరిహారముగావలయునుగదా! (ముందునకుఁజేచి) అల్లదే, సత్యతనయాభరణములను దీసివేసి, దుఃఖాక్రాంతచిత్తయై యందున్నది. నేనుబోయి యామెను లాలించి, నాటకమాడెదఁగాక.

(నిష్క్రమించును)

రెండవరంగము—సత్యభామామందిరము.

(ప్రవేశము—శ్రీకృష్ణుఁడు, సత్యభామ)

కృ—సత్యా!

సీ. సంపదాన్వితుఁడైన • సత్రాజితుని
ముద్దులబిడ్డవై • మురిపెమంది
సౌందర్య లావణ్య • సౌశీల్య గరిమచే
ఇద్ధయశస్సునా • ర్జించిమించి
ఆదిదేవుండైన • యదువల్లభునియంక
తలమునఁ గూర్చుండి • పొలుపుఁగాంచి
తోడికాంతలలోన • ప్రౌఢయటంచును
ప్రఖ్యాతిఁగడియించి • పరఁగుచుండి

గీ॥ సర్వభోగభాగ్యంబులు • సంతరిల్ల
చెలిమికత్తెలు నిత్యమ్ము • గొలుచుచుండ
గ్రాలుచున్నట్టి సత్యరో! యేలనీదిని
నిట్టివంతనుబూనితి • నెఱుగఁ జెప్పుము!

సత్య—నాథా, పొండు, మీరెక్కడనుండివచ్చితిరో అక్కడి కేయేఁగుఁడు. ఇప్పుడిక్కడకు రమ్మని మిమ్మెవ్వరు బ్రతిమాలిరి?

కృ—సత్యా, నీకంతయాగ్రహమేల? నన్నొకరుపొమ్మన్నపోవుదునా? రమ్మన్నవచ్చెదనా? నాకు నీయందనురాగముండఁబట్టియేకదా రుక్మిణీసదనమున నొక్కదినమయిన నుండక తత్క్షణమే మగిడి వచ్చితిని?

సత్య—ఆహా! ఏమియనురాగ మేమియనురాగము. కృష్ణా! ఇంకనునన్ను వంచింపఁ జూచెదవా? ఈమెత్తమెత్తని మాటలచే నింక నునన్ను మోసగింపఁ దలఁచెదవా? చాలుఁ జాలు తెలిసినది, నీకల్ల

బొల్లిమాటల యందలి యాదార్థ్యము విదితమయినది. నీప్రేమనాకు బోధపడినది. ఇన్ని దినములవలె నింక నీసత్య నీచే మోసగింపఁ బడదని తెలిసికొనుము. నీమాయాతంత్రములింక బ్రయోగింప బడవు. నీకపట నాటకములింక జూడబడవు, నీకల్ల ప్రేమ నాకక్కఱలేదు.

కృ—సత్యా, నీకింత యాగ్రహమొదవుట కేనీనుఁడు గావించిన అపరాధమేమి! పదియారువఁదల గోపికాస్త్రీలలో నిన్నేతలపై నిడుకొని నిన్నే ప్రాణముగ భావించి, నిశ్చలహృదయముతో నిష్కళంకభావముతో, అద్వితీయము, అపూర్వము, అగాథమునగు ప్రేమను నీపై జూపుచున్నందులకు నాకిదిఫలమా!

సత్య—కృష్ణా, తేనెపూసిన కత్తి వంటివాడవు నీవు. నీకునామీఁద బ్రేమయెక్కడిది!

కృ—కాంతా! ప్రేమయున్నదో లేదో, నీవెఱుంగవా ! నేను వేరుగఁ జెప్పవలయునా?

గీ. అమరనాథునితో బోరి ♦ యతనిరాణి
ప్రమదమునఁ బెంచుచున్నట్టి ♦ పారిజాత
పాదపంబును, నీపైన ♦ మగువనాకుఁ
బ్రేమయేలేక యుండిన ♦ నీయఁగలనె.

తక్కుంగల అంగనామణుల కద్దాని నిచ్చితినా! తుదకుఁబట్టపు దేవియగు రుక్మిణికయి నద్దాని సుమంబును వాసనకైనఁ జూపలేదా! నిన్నే నమ్ముకొనియున్న నీనాథునిపై నీకింతనిరాధారమా! ఇదినీకున్యాయమా! అనురాగమునకు బ్రత్యనురాగముం జూపకుండుట భావ్యమా, అనుగ్రహమునకాగ్రహమును బ్రకటించుట ధర్మమా! సత్యా, నీవు మునుపటి సత్యవుగావా, నీవునాయెడల నింతదనుక జూపిన ప్రేమయెం దేగినది! ఒక్కక్షణమునన్నుఁజూడకున్నచో—కృష్ణా, కృష్ణా? యనివలవరించుచు నారాక కెదురుసూచుచుండు నీమోహమేమయినది! అక్క

టా, నన్నుఁ బొమ్మనుచున్నావా! నాయందు నీకింతయాగ్రహమా; ఇం
తయనాదరమా!

సత్య—(తనలో) ఈతఁడు నిజమునకు నాకువశ్యుఁడే దాసాన దాసుఁడే! ఈసమయమున వీనిహృదయము నాకు గోచరయినది ఇపుడు నేనేమిచెప్పినను చేయుగలఁడు (ప్రకా) కృష్ణా! నిన్ను నేనింతవఱకు నమ్మి చెడిపోయితిని నికనెంతమాత్రము నమ్ముటకు వీలులేదు.

ఉ. గీచినగీఁటు దాఁటనని ♦ కేవలముఁ భవదీయ ప్రేమమున్
  యాచనఁజేసితంచు దగ ♦ నాదృతిఁజూపుచు బల్కినావు నీ
  సూచన నమ్మిమోసగిలి ♦ సోలితి నీగతిహాస్య పాత్రనై
  దాచఁగ నేలనింక నిను ♦ దప్పుగదా మదివిశ్వసించుటల్!

నీవునిజముగా నన్ను ప్రేమించితివనితలంచి నామాట జవదాటవనిగాటం పుదమితో దృఢముగనమ్మి సవతులలో బరిహాసింపఁబడితిని నిజముగా నీవేనన్ను ప్రేమించినయెడల నేనురుక్మిణీసదనమునకు బోవలదనిచెప్పఁగా నీవు పోవుటచేతనేగదా నాకింతపరాభవము ప్రాప్తించినది.

కృష్ణు—(మందహాసముతో) సత్యా! సత్యా! ఈమాత్రము నకై నన్నింతలేఁగా తూలనాడనేల? సరియే అయినదేదో అయినది రుక్మిణీ సదనమునకు బోయితినేయనుము అట్లుపోవుట నాయపరాధమేయనుము అయ్యది నీకు గోపకారణమేయనుము నన్ను క్షమింపుముదాసుని తప్పుదండముతో సరిగదా! ఇఁకనీగీఁచిన గీటును రమ్మునీఖారవిందమును చుంబించి నీఅధరసుధారసముంగ్రోలి నీపవిత్రగాత్రపరిష్వంగ సుఖమును దనివి తీరననుభవింపనిమ్ము.

సత్య—ఓయాదవా! నీవునన్ను బ్రేమించితివనుటకునిదర్శనమేమి

కృష్ణ భళా! ఏమనుచున్నావు? నిన్ను నేనుప్రేమించితిననుటకు నిదర్శనము గావలయునా?

సీ. రారాజులను గెల్చి ♦ రత్నరాసుల దెచ్చి
  సౌధమండిన నిద ♦ ర్శనముగాదె?

వజ్రిపాణినెదిర్చి ♦ పారిజాతము నిల్పి
సంతసింపఁగ నిద ♦ ర్శనముగాదె?
వేనవేలుగనున్న ♦ వెలఁదుల గోరక
నహీనుంటనిట నిద ♦ ర్శనముగాదె?
పట్టఁపుదేవియా ♦ వైదర్భినై నను
గనుఁగొంటయె నిద ♦ ర్శనముగాదె?
గీ. నిన్ను దలమానికము ♦ పోల్కి నిత్యమునది
దలచి ప్రేమించుటది నిద ♦ ర్శనముగాదె?
కాంత! నేటికీ రీతిని ♦ బంతగించి
గొప్తగా నిదర్శనముల ♦ గోరనేల?

సత్య—నాథా! "నాడదిచేసితిని ఇదిచేసితినని" వలుకజూచి కంతమాత్రనానాకు సంతృప్తికాజాలదు ప్రస్తుతము నాకువిశ్వాసముకలుగుటకు నేజెప్పినచొప్పున ప్రవర్తింపవలయును.

కృష్ణు—(మందహాస మొనరించుచు) సత్యా! నీకింత సందేహమేల? మున్నొకప్పుడు మాత్రమునేను నీమాటను గాదంటినా? నీవు చెప్పినట్లు చేయనంటినా?

సత్య—(కృష్ణుని హస్తమును మెల్లగానదుముచు) మనోహరా నేనొక వ్రతమును చేయబూనితిని.

కృష్ణు—అహా! అయిన నాకు సంతోషమే! మరియొకవిందు!

సత్య—మీసహాయమత్యవసరము.

కృష్ణు—సందేహమేమి? నావలన నెట్టికార్యముగావలసియున్నను, నెఱవేర్చి తీరెదను. చెప్పుము—వ్రతాచరణసంర్భమున ముచ్చటదీర దీవుకట్టుకొనుటకుఁజీని చీనాంబములో—ధరియించుటకు ముత్యాలహారములో—బ్రాహ్మణులకు దానముసేయుటకు రత్నరాసులో! ఏమికావలయునో తెలుపుము!

సత్య—నాథా! నేనుచేయుచున్నది నారదమహర్షి ప్రేరితమగు పతివశీకరణవ్రతము.

కృష్ణు—(తనలో) పతివశీకరణ వ్రతమనుటపొరబాటు! “సర్వగర్వభంగవ్రతమనిన బాగుండునేమో! [ప్రకా] అయిన నావలనగావలసిన తోడ్పాటేది.

సత్య—మిమ్ములను నేనా వ్రతనియమముల ననుసరించి, దానము చేయవలసియున్నది. అందులకంగీకరించినజాలును.

కృష్ణు—[తృళ్ళిపడుచు] సత్యా! ఏమిది? నన్ను దానమొసరింతువా; పరిహాసమా; లేక నిజమాయిది?

గీ॥ ఇలమ వ్రతములవెన్నియో • కలవునిజము
పతిని దానముసేసెడు • వ్రతముగూర్చి
కనుట వినుటయెఱుంగను • కలికిమిన్న
కలహభోక్త గల్పించిన • కపటమిద్ది.

కాకున్న భర్తవశము జేసికొనదలచి వానిని దానముసేయనుంకించుటా?

సత్య—నాథా! నావచనమును సమగ్రముగనాలింపుడు మిమ్ములను నెట్టినె దానమొసరించి యూరకుందునా? మిమ్ములను జూడకుండ నేనెట్లుందును మిమ్ములను ప్రప్రథమము దానమొసరించి పిమ్మట మీకుసరితూగు ధనమొసంగి మిమ్ములను బ్రతిగ్రహింతును.

కృష్ణు— పోనిమ్ము అమాత్రము పాయాంతరమున్న నభ్యంతర లేదు నన్నేనమ్ముకొనియున్న నన్నేముష్టిబాపనికో దానమొసరించినీగృహమునుండి నాకు స్వస్తిచెప్పుదువేమో యని భయము గలిగియట్లుంటిని ప్రతిగ్రహించుమార్గమున్న నీవ్రతమును నిరాటంకముగా జేసికొన వచ్చును (తనలో) కలహశనుండెంతటివాడు!

గీ. పతివ శీకరణ వ్రత • మనెడు పేర
వ్రతము సేయింప గడఁగె నీ • పడతిచేత
గర్వపరిహారమును చేయ • గౌతుకమ్మ
పొడమెఁగాఁబోలు! మునియొక్క • మనసునందు.

ఈమె యవివేకము నాకచ్చెఱువుంగల్పించుచున్నదికదా?

గీ. కోటి బ్రహ్మాండములు గూడ •గుక్షియందు
జెలఁగనమ్రతతో సదా • మెలగుఁ చున్న
యాదిదేవుండనగు నన్ను • నబల యీామె
తూకమిడనుండె ధనముతో • బ్రాకటముగ!

కానిమ్ము ఈమెకొం పరిగర్వభంగము కావలయును ప్రస్తుతమేమియునె ఱుంగని వానివలెనుండి పిమ్మట తులాభారసంద్భర నాటకమాడించెదను
(ఆలోచనమభిన యించుచున్నాఁడు.)

సత్య—నాధా, దీర్ఘాలోచన మొనరించుచున్నారేల?

కృ—ప్రియా; ఆలోచనకేమున్నది? నన్ను దానముసేయ నున్నా వుగదా! నీపరిష్వంగ సౌఖ్యమునాకు లభించునో లభింపదో, ఎట్టియిక్కట్టులు గలుగునో యని విచారించుచున్నాను.

సత్యా—నాధా, మిమ్ములను జూడకుండ, మీాఅధరంబు నాస్వాదింపకుండ నేనుమాత్రము బ్రదుకగలనా! మీాసౌఖ్యముగాంక్షించు నేను, మీాకిక్కట్టులను గల్పింతునా, నాధా? మీాకట్టిసందేహము మాత్రమయిన వలదు. మీారింతగా దిగులబడుటకు, నేనుమిమ్ముల నెవ్వరికో పరాయివానికి దానముసేయుదునని తలంచుచున్నారా!

కృ—సత్యా, నన్నుదానముం గ్రహింపనున్న యాతఁడెవ్వడు?

సత్య—(సంతోషముతో)

గీ. బ్రహ్మమానసపుత్రుడై • పరగెనెవడు?
శస్తలోకత్రయశుభగ • చారియెవడు?

భవ్యభవదీయభక్తుడై ♦ ప్రబలె నెవడు!
అట్టిమునిచంద్రునకు సిగ్గు ♦ సంగుదాన.

కృ—సత్యా; సత్యా, నన్ను నారదునకు— నారదునకుదాన
నమొనగ నిశ్చయించితివా?

సత్య—అవును; మాకు సంతోషమేగదా!

కృష్ణ—సత్యా! ఎంతతొందరపడితివి; అతడు సామాన్యుడా?
నిత్యకలహాశనుండుగదా!

సీ. స్వేచ్ఛమై జరియించు సింగంపుగొదమను
గట్టుల బోనులో ♦ గుక్కునట్లు
రంగదుత్తుంగ త ♦ రంగశోభిత గంగ
కానకట్టును గట్టి ♦ యుదము నట్లు
కలిత విశిష్ట ♦ క్షోదక్షుడౌసు కత్రి
యుని జెలసాలలో ♦ నుంచునట్లు
విదితమధ్యందిన ♦ విద్యోత ఖద్యోత
మునికాంతి మేఘుంబు ♦ పనుచు నట్లు
గీ. అక్కటా! నన్నుఁ గొనిపోయి ♦ టక్కరియగు
కలహ భోక్తకు నీయంగ ♦ గడఁగినావు!
వానియండను స్వేచ్ఛ ర ♦ వ్వంతయుండ
దెట్టియిక్కట్లు గలుగునో ♦ యెఱుగఁజాల!

నారదుఁడు సామాన్యుఁడు కాఁడుగదా! వానికి నేను జిక్కితే తడవు
గానెట్టి స్వాతంత్ర్యము వహించునో!

సీ. మహనీయ మణిమయ ♦ మందిరంబుల విడి
యుగ్రాట వీసీమ ♦ నుండమనునొ!
చీని చీనాంబర ♦ శ్రేణి గట్టుటమాని
చర్మధారణమును ♦ సలుపుమనునొ

మద్రసోపేత భ ♦ క్ష్యంబులు త్యజియించి
కోరిమంపల నన్నుఁ ♦ గుడుపమనునొ!
పరిమళం బొసఁగు పూ ♦ ల్పాన్పులు వర్జించి
కటికిరానేలల ♦ గడుప మనునొ!

గీ. అకటకట సర్వగీర్వాణ ♦ మకుటఘటిత
మణియు యఁ ష్మ్యదుల పావన ♦ పాదపద్మ
భాసితుండగు కృష్ణుని ♦ బ్రహ్మమాన
స సుతుఁ డెట్లు పీడించి ♦ నలుపునోక్కొ!

నేనాకలహప్రియునకు వశ్యుండనయిన పిమ్మట

సీ. సత్యాంగనాహరి ♦ ష్వంగ సౌఖ్యముమాని
బ్రహ్మ చర్యంబును బట్టవలెనొ!
కస్తూరి తిలకంబు ♦ వెయుఁ డేయుట మాని
నుదుట విభూతిని ♦ నదమవలెనొ!
ముత్తెంపుఁ బేరుల ♦ మోహమ్ము విడనాడి
తరచు రుద్రాక్షల ♦ దాల్పవలెనొ
మురళీ నినాదంబు ♦ పొనరింప కుండనే
వేద ఘోషలచేత ♦ విసుఁగవలెనొ

గీ. కష్టమనునది యెఱుఁగక ♦ కౌతుకమున
సేవకుల మధ్యజెన్నొందు ♦ శ్రీసుఁడనగు
నేను మానికి వశ్యుండ ♦ నైన యెడల
నెట్టిబాధల గుడుతునో ♦ యేరికెఱుక!

సత్య—నాథా! మీరింతఁగా దిగులుపడుటకు నేను మిమ్ముల నామానియెడ మాసములుంతునా? పళ్ళుంతునా? ఇటుదాన మీరాయుట అటుమీాభారమునకు సరితూగు ధనమొసంగి మిమ్ముల బత్రిగహించుట

రెండుపనులు నొకేముహూర్తమునందు జరుగునుగదా ఇఁకమీకీ సందే
హామేల?

కృష్ణు—సత్యా నేను నీయుత్సాహమునకు భంగముకలుగఁజే
యను ప్రస్తుతము నేనుకొండొక కార్యార్థమై బోవలసి యున్నది. ము
హూర్త నిశ్చయామునుంగూర్చి తెలిసికొని పోవుట యుత్తమముగదా?
(తనలో) గానము వీనులఁబడుచున్నది నారదుఁ డయియుండనోపును?
వానిని గలిసికొనుటావశ్యంము.

సత్య—నాథా ముందు మీరేగిరందు పిమ్మట మనము మా
టాడు కొనవచ్చును.

కృష్ణు—అయిన బోయివచ్చెదను.

సత్య—నేను గూడలోనికేఁగి వ్రతసన్నాహము లొనరించుకొం
దును వసంతకుని మరువక వెంటఁబెట్టుకొనిరాఁగోరెదను.

(నిష్క్రమించును)

కృష్ణు—నారదునింగలిసికొని యీకపటోపాయముంగూర్చి
తెలిసికొనెదను గాక. (నిష్క్రమించును)

తెరపడును.)

రెండవరంగము — సత్యభామా భవనసమీప ప్రదేశము

(ప్రవేశము కృష్ణుడు —నారదుఁడు)

నార—మహాత్మా దేవాదిదేవా ఆదిమధ్యాంతరహితా శ్రీకృష్ణా
యదువల్లభా నేటికి నాజన్మ తరించినది నాకోర్కి ఫలించినది నీవభిమ
తింతువేని నిశ్చల భక్తితో తులఁదూగు పదార్థమీవదునాల్గు భువనము
లందు గానఁబడదని లోకమునకు బ్రకటింతును.

కృ—నారదా, కలహప్రియుండవగు నీవు సామాన్యుఁడవుగా
వుసుమీ! పతివశీకరణ మనబడు వ్రతమేమి? అద్దానినినీవు సత్యకుబో
ధించుటేమి? ఆమె యాచరింపఁబూనుటేమి? మధ్యనన్ను దానమిచ్చు

టయేమి; నీవు గ్రహించుటయేమి? ఎంతపన్నుగడ నెత్తినావోయి.

నార—దేవా, సర్వవ్యాపివి, సర్వభూతాత్మకుండవు సర్వజ్ఞుండవునగు నీవెఱుంగని దేమికలదు.

గీ. భక్తిఁ బోలిన వస్తు వీ ♦ వసుధనెందుఁ
గానఁ బడదంచు త్వత్ప్రియ ♦ కాంతసత్య
తెలిసికొని గర్వముడిగితా ♦ మెలఁగునట్లు
చేయుటకె వ్రతమనుకోర్కి ♦ జేర్చినాఁడ.

కృ—సెబాస్, నీయూహ శ్లాఘాపాత్రము. భద్రముగా మెలఁకి కార్యవిజయమును బొందవలయునుజుమీ.

నార—కృష్ణా,

సీ. నీదయనాపయినున్నలువ ♦ నేమికోరంత జనించు బ్రీతిమై
శ్రీదయితుండవై ననిను ♦ జెందెడి భాగ్యమునేఁడు నాకు న
త్యాదరలీలఁగల్గెగద ♦ అంతకుమించిన సంతసంబునా
కేదిమహాత్మ, మాధవ ము ♦ నీంద్రుని ధన్యునిజేయ వేఁడెదన్.

కృ—(మందహాసముతో) నారాదా, నీయభిప్రాయము నేనెఱుంగనా,

గీ. సేవింతుండై న కృష్ణుని ♦ సేవకునిఁగ
జేసిముదమందఁ గోరితి ♦ చిత్తమందుఁ
గాకయుండిన సత్యను ♦ గరుణఁదోఁకగి
నన్ను దానంబు సేయఁగో ♦ రుదువెనీవు?

కానిమ్ము. నీవు ప్రారంభించిన తులాభారనాటకము రసవంత మయినదే త్వదీయాభిప్రాయము సత్యభామాగర్వభంగమని నేను గ్రహించుటచేతను, అయ్యదినాకుఁగూడ నవశ్యవాంఛనీయమగుటను నేను నీతో సకీభవించెదను. (కొంచెమాఁగి) నారదా! గ్రహించితివా!

నార— (ఇంచుక సేపాలోచించి మహానంద భరితుడై) గ్రహించితిని, మహాత్మా! గ్రహించితిని

చ. వనజభవాండభాండముల ♦ వారిగనెవ్వని కుక్షిలోపలన్
జననముగాంచెనో, అతని ♦ సత్య, తులాన్వితుఁజేసి భారమున్
గనుఁగొనుఁడెఁ జిత్రమిది ♦ కాంతలు మోహ మానస్కులైనచో
మననుననుంచలేరుగద భక్తిని, ♦ శక్తిని, దైవయుక్తినిన్!

మాధవా! ఇయ్యవసరంబున నేను ధన్యుండనయితిని. ఏలనందువా?

గీ. సరసదానమిచ్చెదునామె ♦ సత్యభామ
యీయఁబడువాఁడు ప్రభుడైన ♦ తోయజాక్షు
డతని స్వీకరింపఁగనుంటి ♦ నాదరమున;
అల్పమేనాదు సద్భాగ్య ♦ మరసిచూడ!

యాదునందనా! ఇక ముహూర్తసమయము సమీపింప నున్నది. పోవుదము రమ్ము.

(ఇరువురు నిష్క్రమింతురు)

తెరపడును.

మూఁ డ వ రం గ ము.

(ప్రవేశము వసంతకుఁడు.)

వసం— (తనలో) ఎవ్వరు లేరుగద చుట్టుప్రక్కలను! (పరికించిచూచి) లేరు! భయమక్కరలేదు. అబ్బా! ఎంతగద్దుదీసత్యభామ! భర్తను దానమొనరించినదఁట! లోకములో భామలిత్తురు— కందులు,

మినుములు, వడ్లు, గొడ్లు, దొడ్లు, ఇత్యాదు లొసంగుదురు. వెండిబంగారము లిత్తురు! అంతియేకాని చేసికొన్న భర్తను, పుస్తెకట్టిన మగనిని దానమిచ్చుటా? అవ్వ! అవ్వ! ఎంతసాహసము! ఎంత పరువుతక్కువపని! ఎంతఅప్రతిష్ఠ! మీఁదుమిక్కిలి వ్రతముపేరిటకూడను! గౌరీవ్రతాదులున్నవి గాని ప్రపంచములో భర్తను దానమిచ్చే వ్రతాలులేవు! ఆలోచించి చూచిన నిందేదో కపటనాటకమున్నదని నాకుఁ దోచుచున్నది. వ్రతమునుజేయుమని బోధించినవాఁ డెంతసరసుఁడు! నీళ్ళలో నిప్పుపుట్టింపఁగలసమర్థుఁడు! పోరెరుఁగనియింటఁ బోరుపెట్టి తాను దూరముగనుండి చూచి సంతోషించు మహానుభావుఁడు! వ్రతముసేయఁబూనిన యామె పతినిబాదముతో దన్ని పవిత్రుగాఁ జేసిన పరమసాధ్వీమాతల్లి! సవతులనుజూచి కండ్లలోఁ గారముకొట్టుకొను కాంతామణి! ఇఁక వ్రతమునందీయఁబడు వాఁడు? శ్రీకృష్ణుఁడు! మహాత్ముఁడు, సాక్షాద్భగవంతుఁడు! అవసరమునుబట్టి, సమయమునననుసరించి సంచరించువాఁడు! తనకిష్టమయిన గడ్డిపోఁచవలెఁ దేలికకాఁగలఁడు; తనకుఁగష్టమయినచో మహేంద్రగిరివలె బరువెక్కఁగలఁడు. తానుతలంచినచో మొరడును ఫలపుష్పశోభితంబగు వృక్షముగాచేయఁగలఁడు; లేకున్న పల్లవయుక్తమగు పాదపంబును మొరడుగాఁజేయగలడు! బ్రహ్మాదిదేవతలచేఁ బూజింపఁబడు ఘననుఁడు—మునీంద్రులకయిన దుర్లభుఁడు—భయంకర దుష్టరాక్షసులఁ గూల్చినజగజ్జెట్టి—ఒకప్పుడు మూఁడడుగుల నేలఁగోరి, ముల్లోకములాక్రమించిన ప్రతిభాశాలి! అట్టిభగవంతుని నేఁటికీ సత్యభామాదేవిగారు నారదునకు దానముచేసిరి! తిరిగి వానిందుల యందిడి తూఁచి, ప్రతి గ్రహించుట! ఇంత యారాటమెందులకు? మహా భక్తురాలనిపించుకొనుటకఁట! సరియే! ఈతులాభారము నాటకము తుదకెట్టివిచిత్రఘట్టముతో ముగియునో చూడవలసియున్నది——సత్యమునఁ బోయెదగాక!

తెరపడును.

([illegible]

నాల్గవరంగము — మండపము.

(సత్యభామాదులు, నారదుఁడు—తులలోనొక ప్రక్కఁగృష్ణుఁడు. వసంతకుఁడు)

కృష్ణు—ఆహా! సత్యా! నేఁడు నీయనుగ్రహమున నాభారమును, నేనెఱుంగఁగలుగుదునుగదా!

నార—(తనలో) నీభారము నీవెఱుగుటకుఁగాదు. సత్యభామ యెఱుంగఁ గలదు.

వసం—సత్యభామాదేవిగారి ధర్మమాయనియిట్టి పుణ్యవ్రతము సేయనారంభించినారు, ఇఁకనింటికడమాయాబిడకూడఁ దాసుందెమ్మని నాప్రాణములను దీయునేమో.

కృ—(తనలో) ఇపుడు పరీక్షాసమయము. నిశ్చలభక్తితత్వమును సత్యభామ కెరుకపరుపవలయును. దానితోఁబాటామెకు గర్వభంగము. (ప్రకా) సత్యా; నన్నెంతసేపని యీతులయందు కూర్చుండఁజేయుదువు! త్వరగా నాభరణములేవియే అప్రక్కవేసి; కార్యముమగియునట్లు చేయుము.

సత్య—నాథా; అట్లేచేసెదను, మిమ్ములను శ్రమపెట్టను. నాయొడలినగలేచాలును లోనికిబోయిరత్నరాసులను దేనే! (ఒంటినగటాడ్చితులయందిడును- తులమొగ్గదు)

నళిని—దేవీ, మీనగలన్నియు మఱయందిడినను, చాలినవి కావేమి.

సత్య—(ఆత్రముతో నళినీ; పొమ్ము. నీవులోనికేగి రత్నాభరణములను గొనితెమ్ము. తెచ్చితులయందిడుము.

(నళిని యట్లొనరించును- త్రాసెప్పటియట్లు యుండును)

నార—(కృష్ణుని వయిపుజూచి మందహాసమొనరించును)

కృ—(నారదునివయిపుజూచి మందహాసమొనరించును)

వసం—(తనలో) నేననుకొన్నట్లిందేదో తంత్రమున్నది; లేకు న్న లెక్కకు మిక్కిలిగానున్న కలధౌత సౌవర్ణ మణిమయ ఘనపదార్థము ల నిన్నిటిని తులయందిడినను, కృష్ణుడు పైకి లేవకుండుట యేమి?

సత్య—(వ్యాకులపాటుతో) నళినీ! ఇదేమి! ఆశ్చర్యముగ నున్నదే! నాథుండింత బరువున్నాడా? సరే నీవుపోయి మన భవనమున మిగిలియున్న వస్తుసంచయము మెల్లఁ దీసికొనివచ్చి తులయందిడుము.

(నళిని యట్లొనరించినను, తుల యథాప్రకారముగనే యుండును)

నళి— దేవీ! ఇదేమి వింతగనున్నదే! ఇక నెక్కడ వెదకిచూచిన నింటిలోఁ బూటికవుల్లయొత్తు వెండిబంగారములుగాని, తక్కుంగల పదార్థ లోహములు గాని లేవు. నేను మోయలేక, మోయలేక ముమ్మారు కష్టపడితెచ్చి తులయందిడితిని. కాని నూదిమొనయంతయినఁ త్రాసు మొగ్గకుంట చూడఁగా నిందేదియో మోసమున్నట్లు నాకుఁ బొడకట్టుచున్నది.

వసం—త్రాసు సరియైనదేనా? నీవుతెచ్చిన వస్తువులు గుల్లవేమో

సత్య—ఓ బ్రాహ్మణుఁడా! పరిహాసమున కిది సమయము కాదు. మిన్నకుండుము. (తెల్లఁబోయి చూడసాగెను)

నార—ఏమమ్మా! నేను తొలుతనే చెప్పితినిగదా! నాథునితో పరితూగు నగలు లేకున్న నీవ్రతాచరణమునకు దిగవలదంటిని. నామాట వింటివికాదు ఇపుడేమిసేయుదువు? అలస్యమునకు నేనోపను.

కృష్ణు—(దైన్యమభినయించి) సత్యా! సత్యా!

చ. వ్రతమనిపేరుఁ బెట్టియిటు • మానికి వశ్యముసేతువే సఖీ
అతులిత భూషణాదులను • నాదృతితోఁదులఁ బెట్టవేటికీ
సతతము నీదుమోముఁగని • సంతసమందెడు నేను నిట్టులీ
గతినిను వీడువాఁడమని • కార్యముసేయఁగ నోపువాఁడనే!

సత్య—అక్కటా! నాథా! భూషణాదులందెచ్చి తులయందిడు

సత్య—అక్కటా! నాథా! భూషణామలం దెచ్చితులయుండిన టకు ఇంకేమున్నవి! ఉన్నవన్నియు దలయుండేయున్నవిగదా!

కృష్ణ—అయిన నేనీ నారదుని పాలుగావలసినదేనా?

నార—సత్యభామా! నేను వచ్చుట విశేషకాలము తడయనేల నేనాదిలో [illegible] చెప్పినట్టు చెప్పితిని అమ్మా! అవ్రతము దుష్కరమ నీవు [illegible] కావుగాదా! కృష్ణుని [illegible] నాకొసంగ్గి వానింబదిగ [illegible] తువా లేదా?

సత్య—(విషాదముతో) అయ్యో! నారదా! ఇపుడు నేనేమినీ యుదును? నాయింటగలభాగ్య మంతయు దెచ్చి తులయందేయుంచితిని గదా! అట్లుంచినను [illegible] లేదు నన్నేమి చేయుమందువు?

నార—నన్నేమి [illegible] లేదు ఏమి చేయవ [illegible]

కృష్ణ—సత్యా! [illegible]

సత్య—నారదా! [illegible] మాట నునమ్మి మోసపోయితినిగదా?

నార—అమ్మా! నీవు [illegible] మాటగా వలదు నామూట [illegible] నేను బ్రతిమాలు [illegible] యంత [illegible] నుల కేన యిన వ్రతమున్నదా [illegible] నాకు [illegible] విధానము నేను చెప్పితిని చెప్పుటమాత్రమేగాక అయ్యా! కడుంగడు దుష్కర మని [illegible] చెప్పుము.

సత్య—[illegible] ఏమో, ఇంటి [illegible] వలసినంత ధనమున్నది. వెండిబంగారములు [illegible] ఒక్క [illegible] దూచుకొని ప్రతిగ

హించలేనా? యని తలంచితినేగాని యీరీతిని నీవు నన్ను వంచింతువని నేననుకొంటినా?

నార — అమ్మా, మాటిమాటికి నేనునిన్ను వంచించితినని యనుచున్నావు. అది సమంజసముగాదు. నేనునీనాథునిలో బ్రవేశించి బరువెక్కు తగునట్లుచేసితినా? లేక వానినిమాగివద్దని చేతులడ్డుంచితినా? నేనుగావించిన మోసమేమున్నది నీవునన్నిట్లు తూలనాడ జనదని యెరింగియే అమ్మా తొందరపడి కార్యారంభమునకు దిగవలదు. నానాకూడి దూచుకొనుధన సంభారమున్నదా? యనిచెప్పితిని నీవు దూరమాలోచించితివి కాదు.

సత్య — నారదా? ఇదిమోసముగాకపోయిన నేమందువు?

నార — అనుటకేమున్నది? నీవు గ్రహింపలేవా?

గీ॥ భక్తిచేతనె బంధింపం ◆ బడెను కృష్ణు
డక్కటా! నాహంకృతి ◆ నీవి పహింకముగు
ధనముతోం దూచనెంచియు దుం ◆ దలంచినావు?
సాధ్యమగునొక్కొ యిట్టికా ◆ ర్యము లోసిక?

సత్యభామా? ఇంకనీవో చింతింపు మింకం గాలయాపన మొనరించనేల? కృష్ణా? నీభార్య నిన్ను నాకుదానము సేసెను.

కృష్ణు — (సత్యభామవైపుం జూచుచు) సత్యా! సత్యా? నాగతియేమి?

నార — కృష్ణా? ఆలకింపుము; ఇప్పుడు నీవునావాడవు కనుక నేను చెప్పినట్లెల్ల చేయవలయును. ముందీవు లేచినిల్చుము.

కృష్ణు — (లేచి నిలువబడును.)

నార — ఇటురమ్ము. సత్యభామ చెంతనుండరాదు. నాప్రక్క నిలువంబడుము.

సత్య — అయ్యో! నారదా? ఏమిది? ఈవింతసంభాషణమున

కర్థమున్నదా? ఈవింత విపరీతవర్తనమునకుఁ గారణమా? నాభర్తను నానుండి దూరము సేయుదువా?

నార—అమ్మా, నీ కృష్ణునితో నిట్టి మాటలాడ వలసినది లేదు? నీభర్తను నీవే దూరము చేసికొంటివి; చేతకాని కార్యమునకు సిద్ధపడ నేల? పిమ్మట నన్ను నిందించెదవేల? నీవు తగినధనమిచ్చి యీకృష్ణుని విడిపించుకొనలేకపోయినచో, నేనేమి చేయఁగలను? వీనిని నేను భరింపఁగలనా? ఎవరు వీనియొక్క ధనమిత్తురో వారికి యొసంగెదను కృష్ణా చూడుము ఈవీణను భుజమునఁ దిడుకొనుము.

కృష్ణు—(కన్నీరు సేయుచు సత్యభామను జూడసాగెను.)

నార—కృష్ణా, నాదాసుఁడవు నీవిపుడు సత్యభామతో మాటలాడఁగూడదు; ఆమెవైపుఁ జూడఁగూడదు. ఈపురిలోఁ బను నేను మోయలేకున్నాను. నీవు పట్టుకొనుము, జాగ్రత, పారవేసితివేమో, మర్యాద దక్కదుసుమీ.

సత్య—(దుఃఖించుచు) హా, నాథా, నీచనారదుని వలన నెట్టి కష్టము ప్రాప్తించినది నారదా, నారదా, ఓకపటనాటకసూత్రధారీ. ఓవంచనశీలా, ఈమాత్రమునకా నన్ను వ్రతమునకుఁ బ్రేరేపించితివా? నానాథుని సేవకునివలె వినియోగపరచుకొంటివా?

నార—కృష్ణా, రమ్ము నావెంటఁ రమ్ము.

సత్య—హా నాథా, (దుఃఖించుచున్నది.)

నార—కృష్ణా, అటుచూచెదవేల? త్వరగా నడువుము.

వసం—ఇంక నాకిక్కడ పనియేమున్నది? పోయెదను.

(నిష్క్రమించును.)

నార—చూడకుము, సత్యభామవైపుఁ జూడకుము రమ్ము. (ఇరువురు నిష్క్రమింతురు.)

సత్య—(మనములో) హా నాథా? నన్ను సవతిగా మాన్పింది రివ

వరిని వశీకరమొనర్చుకొనుటకు వ్రతమును చేయించితే వ్రతమ్మకొట్టిని;

గాని, పతిని దొంగలించుట కనుకొనలేదే? నాథా! కృష్ణా, దుష్టుడుపద

ష్టుడునగు ఆనారదుని మూలమున సిపత్నిపదలనమ్ము కొనినట్టి హో, అ

తడు నిన్ను తనకిచ్చెదనో నీచేతవెట్టి సేవలఁజేయించునో (అక్కటా

నందనందనా. నీకు నామూలమున గతి ప్రాప్తమాయెనది. ఉపాధ్యసత్య

మూలమున నేనిట్లు నిన్ను నీవెంతగా గట్టుచున్నానో మందభాగ్య, నే

నీ వ్రతాచరణమునకు దిగవలయును? దిగితినిపో ఈ వ్రతమేల చేయవ

లయును? చేసితినిపో కృష్ణుని దానమొసంగుటకేయేల నిను ఇచ్చితినిపో?

యాపాపమునారదునికేల యీయవలయును? ఇపుడింక నాకుఁగర్తవ్యమేమి

ఈయాపదను జేసి ననెవ్వరుద్ధరింతురు? ఈనారదమాయా సముద్రమును

దరించుటకునాకు నావ యేది? (భర్తను జూచి) నాథా? నీ ప్రాణేశ్వరినగు

నాకింక నిన్ను దర్శించు భాగ్యము లేదా? పాదారవిందములను స్పృశించి నీము

ఖంబున ముఖ ముంచి, అధరంబు ముద్దిడి కౌఁగిటనిన్ను జేర్చి సుఖించు

భాగ్యము నాకింక లేదా? అక్కటా! కోరి కోరి తల గోకినట్లు నాకునేనే

యాపదను తెచ్చిపెట్టుకొని నిన్ను గోల్పోవుట మాత్రమే గాదు నారదు

డు? నిన్ను, అయ్యో! వదలలేక యుండగ నిన్ను నేను దాన మీ

యఁగా నాతడెచ్చటికో అమ్మజూపునా? అక్కటా ఇపుడు నేనేమిసేతును

సీ॥ అత్తయశోద యే ♦ యరుదెంచినను జూచి,

తనయుఁడే డని నే ♦ మనెదుదాన?

పట్టంపు దేవియా ♦ వైదర్భి యరుదెంచి

ఆత్మేశుఁగోర నే ♦ మనెదుదాన?

గోపి కాంగనలెల్ల ♦ గొబ్బున నన్డాంచి

యాదవుఁగోరి నే ♦ మనెదుదాన?

మనివేష వా[illegible] ♦ త్రావనముదాన

గీ॥ పాణివల్లభు చుట్టాలు ♦ పరమమిత్రు
లెల్లరునువచ్చి యాతని ♦ నేమిచేసి
తంచుఁబ్రశ్నింప నిప్పుడే ♦ మందువకట
[illegible] ♦ నేమిసేతు.

అమ్మో! నళినీ? నాకున్నమార్గమేది? వారల నాకృష్ణుఁడు నాకులభించు నుపాయమేది? నవతులకిప్పుడు నేనేమని సమాధానము చెప్పుదును? వారు నన్నింక బ్రతుకనిత్తురా?

నళిని—అమ్మా, సాకంబుడుగు లోనికిరమ్ము తగినవిధంబాలోచించి నాధునిగృహంబునకు దోడ్కొనిపోవచ్చును.

(ఇరువురు నిష్క్రమింతురు.)

తెర వ్రాలును.

తృతీయాంకము సంపూర్ణము.



శ్రీకృష్ణతులాభారము.

చతుర్థాంకము.

మొదటిరంగము—పురవీథి.

(ప్రవేశము నారదుఁడు, కృష్ణుఁడు)

నార—ఓహో రాజా, చూచెదవేల? రండు, త్వరపడుడు శ్రీకృష్ణభగవానునిఁ గొనుటకు మీకింతయుత్సాహ మేల?

సీ॥ ఇతనిపాద మొకదా • యింద్రుఁడు దాఁకిన
నదికె బ్రహ్మాతిశ • స్పర్శనంబు
ఇతని పాదమొకదా • అశ్వధయుంకగమైన
నహిమశాలి దాండవం • బాడె నపుడు
ఇతని పాదమొకదా నుత భక్తిరత్నాక
రుఁడు పళ్ళెరంబున • గడిగినాఁడు
ఇతని పాతమొకదా • యెల్లరాజన్యుల
తలల నుండెడుమణి • తతులనదుము
గీ॥ ఇతఁడు సామాన్యుఁడే సం • తతనుభక్త
సాధుజనపోషణా సక్త • శక్తియుతుడు

దుష్టశిక్షక దోర్గర్వ ♦ దురితహరుఁడు?
వాసుదేవుండు? రుక్మిణీ ♦ వల్లభుఁడు?
సీ॥ పాలిఁ ద్రాగుచు జెడినా ♦ మద్దిచెట్లను గూల్చి
పూతనఁ బలిమిమై ♦ బాలియ జేసె
అందుచుఁ జెడినాడె ♦ అా తృణావర్తుని
సుడిగాలి నడలించి ♦ మడియ జేసె,
గోచి యెట్టినవాఁడె ♦ గోవర్ధనం బెత్తి
యాదవ రక్షణం ♦ బమరఁ జేసె,
ఎంచె కట్టినవాఁడె ♦ పరమ దుర్మార్గుఁడౌ
కంసుని హింసించి ♦ చెఱ వెడలించి
గీ॥ అట్టి శ్రీకృష్ణు లోకేశు ♦ నాదిదేవు
ఒకజాతుఁడని యెందు ♦ బాపహా యని
నమ్మఁ జూపెద రెందు ♦ ఆర్తి నెల,
నందుఁ డుంబేల? మాకిపుఁ ♦ బొందు రేల,
చ॥ తరుణమణిక్యు గా వినుతి ♦ దానిఁ గ్రామం గెక్కి హాస్యులై
పురజనులాలు చూచెదరె ♦ పోయిన లఘుమును జూపరాదు ఈ
పురహారవంద్యుఁ గృష్ణుఁ గొని ♦ మోదమున తదుత్తమ క్తి సౌధమున్
దరియఁగరారె? జాలమువు ♦ ధాపసిబాను చుసేతురేలకో
రండు, పౌరులారా, రండు చూచెదరేల, లోకనాథుఁడగు శ్రీకృష్ణునంత
టి వానిని నేను ఇచ్చి పుచ్చుకొనుట కో మేల?

(అంత సత్యభామ, నళిని ప్రవేశము.)

సత్య—(దుఃఖించుచు) హా, నారదా, నీవెంత నిర్దయుఁడవు
ఎంత మానగాఁడవు, ఎంతకఠినాత్ముఁడవు మన్మథునిఁ బట్టి యీవిధ
ముగా పురవీథులలోఁ ద్రిప్పుచు మ్మ,జా ప్రుచున్నావా, పతిమను మ

ను పేరఁ గో నాథు వంతకు దెచ్చిపెట్టితినా? పతిని శోకగణమును పేరుతో పతిని యొంగము దెచ్చిపెట్టితినా? సౌభాగ్యమును సేయుఁగో శోకము గూర్చితి... విద్యాన్యవసుతు ... బాధలఁ గల్పించితినా. అయ్యయ్యో నా జీవితేశ్వరుఁ డిదె మోమున ... నట గారును దనమునవలెక ... దనవలెకను చుము ... , యెట్టి ష్టమును భవి చేయుచునాఁడే, మూగి, వ్రతమునినన్ను వదించితివి దా? సతులకిప్పుడే నేనేమనివమాధానమీయఁగలదానను? అయ్యో, నా ... గతి ... వారునన్ను బాగ్యముంగో నుంచవిత్తురా

నార — (కృష్ణునితో) మాధవా! నిరామయైవు వమాడకుము ఈప ... రము ... భామా, నిదుఃఖముతో గాని, దూషణముల తో ... పతిక ... గు ధన బాలని వానింగొనిపొమ్ము అం తవజ ... మాటలాడవద్దు కృష్ణా, మనము ... వీథలోనికి పో వ ... ముర ...

(ఇరువురు నిష్క్రమింతురు)

సత్య — హా, కృష్ణా, కృష్ణా, (మూర్ఛిల్లును)

తెర ... డును

రంగస్థలము — వేరొకచో

(ప్రవేశము కృష్ణుఁడు, నారదుఁడు)

కృష్ణ — (తనలో) నారదుఁడు బోధించిన పాఠము సత్యయెడల బాగుగాఁ బనిచేసినది ఈమె కిప్పుడు ... గర్వభంగమైనది.

నార — (తనలో) ఆహా, ఏమి యీమాధవుని భక్తరక్షణ ప రాయణత్వము, భక్తునకు సేవకునివలె సపర్యలు సేయుచున్నాఁడుగదా? ఇట్లు సత్యభామకు గర్వభంగమయినటులే? కాని యీమాట నామెనో టినుండియే పలికించితీరవలయును (ప్రక్కకుఁ జూచి) అదే పిచ్చిదా త్రినకరణిఁ దలవిరుగఁబోసికొని కన్నీరుఁ మున్నీరుగాఁ గారదుఃఖించుచు

నామొయిలలోనే తిరిగి వచ్చుచున్నది. మరల నేను కృష్ణుని విక్రయము
సేయఁ జూచెదనుగాక! (ప్రకా) ఓపౌరులారా చూచెదరేల! రండు?

గీ. బేరము లోన మేలైన ♦ బేరమిదియె
నిమించిన బేరంబు ♦ గానఁబడదు
భక్తసులభుఁడౌ కృష్ణుని ♦ భక్తిమీరఁ
గొనుఁడు తిరుణంబు లభియించెఁ ♦ గొనుఁడు కొనుడు.

(అపుడు నళినీ సత్యభామలు ప్రవేశము.)

సత్య—నారదా! నారదా! నీకు దయలేదా! నీది హృదయము
గాదా! నానాధుని నాకీయవా? నాయార్తిని బాపవా? ఇదినీకుధర్మమా?
అబలనగు నన్ను దుఃఖ పెట్టుట నీకు భావ్యమా?

నార—అమ్మా? సత్యభామా కోరి చేతులార దానమిచ్చితిని
ప్రతిగ్రహించుటకు నీకుసామర్థ్యములేదాయెను. అప్పట్ల నేనాతని వే
రొకని కమ్ముకొననలదా? అందుఁదప్పేమున్నది.

సత్య—ఓకలహ భోక్తా! ఇందుఁద ప్పేమున్నదనుచున్నావా?
నీప్రవర్తనము సజ్జనసమ్మతమా! సక్రమమా!

నార—ముమ్మాటికిని సక్రమమే! నేనక్రమముగ ప్రవర్తింప
లేదు భక్తితత్వమును దెలిసికొనలేక భక్తిమహిమ నవలంబించుకొనలే
క, భక్తసులభుండగు పరమేశ్వరుని జులకనగా భావించితివి. అందులకు
ఫలమిది. అనుభవింపుము. ఇందు నాతప్పేమున్నది?

(అంత వసంతకుఁడు, జాంబవతి, మిత్రవిందలు, ప్రవేశము.)

సత్య—(తనలో) అబ్బా! సవతులుగూడ నన్నుఁ జుట్టు ముట్ట
వచ్చిరి. వీరికి నేనేమని మారుపలుకుదును. గొడ్డు గోతబడినంతనే తల
కొక బెడ్డ వేయునందురుగదా?

వసం—(తనలో) నారదుని గాలి కొంచెము నాకుఁగూడ సోకి
నది. సత్యభామ శ్రీకృష్ణుని దానమొనరించినదని చెప్పి, వీరలనువెంట

బెట్టుకొని వచ్చితిని. ఇఁకసవతులలోఁ బోరాటముతప్పదు.

మిత్రి—ఏమేసత్యా! నాథునేమిచేసితివి?

వసం—ఏమిచేసినదమ్మా? పెట్టిలోఁబెట్టి దాచినదనుకొంటివా? గుడ్డను మూటఁగట్టినదనుకొంటివా? అయ్యో! పోతపోసినవిగ్రహమువలె నారదునిచెంత?

మిత్రి—(కోపముతో) నివ్వూరకొనుము; బ్రాహ్మణుఁడా! (సత్యభామతో) మాటాడవేమే? బెల్లముమొత్తిన రాయివలె నూర కుందువేమి?

జాంబ—ఆబ్బా! ఎంతటి సంగనాచివే! చేసినపని చల్లఁగాచేసి గుటకలు మ్రింగుచు గుడ్లు త్రిప్పుచున్నది.

మిత్రి—చెప్పవే సత్యా! నాథునేమిచేసితివి?

సత్య—(చేతులు నులుముకొనుచు) అక్కా! ఏమియునుచేయ లేదే! నేనునా—

జాంబ—అక్కా! చెక్కా! యనుట కట్టిపెట్టి ముందు నాథున కీయవస్థ గలుగుటకుఁ గారణమేమో చెప్పవే!

సత్య—(తనలో) వీరు సర్వము వసంతకునుండి వినియు తిరిగి నానోటినుండి వినఁగోరి నన్నిట్లు ప్రశ్నించుచున్నారు. అక్కటా? నార దుఁడు నాకెంతటి పరాభవము గల్పించినాఁడు?

మిత్రి—సవతులను నాదించునప్పుడున్న గొంతసమాధాము చెప్పునప్పుడు లేవదా?

సత్య—(తనలో) వీరిమాటలు సూదిపోటులు? (ప్రకా) అక్కా నారదుఁడు వ్రతమును చేయుమన్నాడే?

నార—అమ్మలారా, నాకాసంగతి తెలియదు? నేను సత్యభా మను ఏవ్రతమును జేయమనలేదు; తనమాటను దిరస్కరించి, తాను పోవలదని చెప్పుచుండఁగా శ్రీకృష్ణుడేమో రుక్మిణీ సదనమునకు బో

యినాఁడఁట. అట్లాతఁడు వెళ్లుట తనకవమానకరమఁట. అందులకామె డను త్యాగ మొనరించుకొన సిద్ధపడెనఁట. ఆమె నన్నుజూచి, పతినివశీకరించుకొనుటకు మంత్రములుగాని, తంత్రములుగాని, వ్రతములుగాని, ఔషధములుగాని, ఉన్నవా యని ప్రశ్నించినది. అప్పుడు నాకుఁదోచిన దేదియో నేను నుడివితిని. పతివశీకరణ వ్రతమను వ్రతమొండున్నదని నుడువఁగా నద్దానిని జేయసాహసించినది. "అమ్మా! అద్దానినాచరించుట కడుంగడు దుష్కరము. పతినొక బ్రాహ్మణునకు దానమొనరించి తిరిగి యాతనికి సరితూగు భాగ్యమిచ్చి వానిం బ్రతిగ్రహింప వచ్చు" నని వ్రతవిధానము నెఱుక పఱచితిని. ముందు వెనుక లాలోచింపక వ్రతమొనరించినది. శ్రీకృష్ణుని నాకు దానమొనరించినది. ప్రతిగ్రహించుటకుఁ దనకు సామర్థ్యము లేకపోయినది. అదిగో! ఎవరికో కృష్ణుని నేనమ్ముకొనఁ జూచుచుండఁగా నన్ను దూషించుచున్నదామె? ఈతండు నావాఁడగుటచే నాచెప్పుచేతలలో నున్నాఁడక్కడ? ఇది వృత్తాంతము.

వసం—గుక్క త్రిప్పకుండ పూసగ్రుచ్చినట్లు చెప్పినావు.

సత్య—(తనలో) అక్కటా? ఈకలహాసనుఁడు నాకుఁగల గర్వపరిహారము సేయుటకే యిట్లొనరించినాఁడు. కానిన్ను సవతులమ్రోల గుట్టంతయు బట్టబయలుసేయునా?

మిత్ర—సత్యా! ఎంత సాహసమునకొడిగట్టితివే!

జాంబ—ఎట్టి దారుణమాచరించితివే!

మిత్ర—దానమిచ్చుటకు నీకు వేరొకవస్తువే లేదా?

జాంబ—ఆచరించుటకు వేఱు వ్రతమే లేదా.

మిత్ర—పతివశీకరణమను వ్రతమును జేసియేమి చేయవలయునని తలంచితివి!

జాంబ—నాథుని మోమయినఁ జూడకుండ నీయింటనేబధిం

ప నెంచితివా!

మిత్రి—భర్తను దానముసేయు పాపాత్మురాలెందైనఁ గలదా.

జాంబ—లేకపోవుట యేమి! నేటికిసత్యభామ గారుదయించితి రికదా!

మిత్రి—భర్తను మునికి స్వాధీనము సేసి యేమిసేతువు. ఎలఁచితివే

జాంబ—ఇంకే మున్నది భజన

మిత్ర—సత్యభామగారు భజనసేయుదురు, గెంతులువేయుదు రుకానిమాగతి యేమి?

జాంబ—చెప్పవే! సత్యా చెప్పు

మిత్రి—మానాథుఁడు మాకు గావలయును.

జాంబ—నీకొర్కు తెకే హక్కున్నదా!

మిత్ర—నీవలె మాకు మాత్రముకృష్ణుడు నాథుఁ డుకాఁడా

జాంబ—నీకంతసాహస మెందులకే!

మిత్ర—గర్వమెక్కువగుటచేతఁగాఁ బోలు నిట్టిసాహసము!

వసం—అబ్బా! గుక్కత్రిప్పుకుండా ప్రశ్నలు వర్షముసుగురిపించుచునీమెనుపట్టుకొని వీరిద్దరు వేధించుచున్నారు.

కృష్ణ—(తనలో) నారదుఁడు సామాన్యుఁడుగాఁడు. ఈదెబ్బతో నీమెకు గర్వభంగమయ్యె నది.

నార—(తనలో) నాకునేఁడు గా పండుగ?

సత్య—(తనలో) వీరునన్నుఁ గాకినిపొడిచినట్లు పొడుచుచున్నారు. ఇకనాకు గత్యంతరమేమి? (ప్రకా) నారదా? వంచనకీలా నీకతంబు! నేనెట్టి యపనిందకుఁ బాల్పడుచుంటినో కంటివా?

మిత్రి—(కోపముతో) ఏమే నీకింత కండకావరము.

జాంబ—ఏమేనీ కింత గర్వము?

మిత్ర—కన్నుమిన్ను గానకమహర్షి నివంచకుఁ డనుచున్నావా?

జాంబ—సమష్టి ధనమగు నాథుని మాకుఁ దెలియకుండ స్వలాభాపేక్షతో మునికి దానమొసఁగుట నీవంచకత్వముగాదా?

మిత్రి—ఒక్కపూఁటజన్మదినమగుటచేఁ బట్టపుదేవియయ్యు, నీ గృహంబునకు వచ్చి, నీకడపు కాళ్లు, బట్టు కొని, నాథునిబంపుమనఁగానందులకంగీకరింపకపోతివికదా ఇప్పుడు చేతులార నారదునకా మహాత్మునిదానమొసంగుటకు నీమన స్సొప్పినది.

జాంబ—ఒక్కపూటకే పతివియోగమునునీవు సహింపని దానవు, మాసంగతిని గుఱించి యించుకేనియోజింపవైతివేల?

వసం—భగవంతుఁడా నేనేదయినసీజన్మమున పాపమాచరించిన చోఁవందిగనో, నందిగనో—కుక్కగనో, నక్కగనో, పిల్లిగనో, కోతిగనో సృజింపుము అంతి యేకాని సవతిగామాత్రముచేయవలదు మహాప్రభో చేయవలదు.

సత్య—(అంజలిఘటించి) మహాత్మా నారదా తండ్రీ రక్షింపుము. నన్నుబ్రదికింపుము నాఆర్తిని బాపుము. నేనొనరించినది మహాపరాధము, నేనుబుద్ధిహీనను నాకుఁజక్కనిపాఠమునేర్పితివి శ్రీకృష్ణుఁడునేటివరకు సత్యభామావిధేయుఁడనిగర్వించితిని. నాటి సవతులలోనన్నుఁబోలినవారు లేరనిమురిసితిని. నాగర్వముడ గినది; నాఅతిశయము మసుగంటినది; నాయాధిక్యత అవలఁబడ్డది; నేనిప్పుడుమృతజీవను నాకెట్లయిన గర్వభంగ మొసరించుట యేనీసం కల్పముగదా! అయ్యదియీడేరినది ఇంకనునన్ను శోధింపనేల; నన్ను వేధింపనేల? భగవంతుఁడుభక్తమలభుఁడని యీనాటికి గ్రహింపఁ గలిగితిని.

వసం—అమ్మయ్య నాపెద్దలుతరించితిరి?

మిత్ర—ఈనమోక్షులకేమిముందుమానాథునిమాకప్పగింపుము

జాంబ—అతివినయంధూర్తలక్షణమ్ అనుసామెత నీకొఱకేపుట్టినది.

నార -- (తనలో) ఇప్పటికీ సత్యభామకు హృదయ పరివర్తనము గలిగినది. (ప్రకా) అమ్మా సత్యభామా నీవు నన్నంతఁగా బ్రార్థింపనక్కఱలేదు. బ్రతిమాలనవసరములేదు. నేను నీకుఁ దొలుత నే నుడివితినిగదా భగవంతుఁడు భక్తసులభుఁడని నీవది యాపుడు గ్రహింపక పోయితివి. ఈనామాటవినుము.

సీ॥ పరమేశ్వరునిబట్టి ♦ బంధింపవలెనన్న
భక్తిపాశముచేత ♦ వశ్యుఁడగును?
సర్వ లోకేశుని ♦ సంతసింపఁగజేయ
భక్తి విద్యయెగదా ♦ వాంఛితంబు?
కంజాక్షునకుఁ బ్రీతి ♦ గాసంగలీయగ వేడ
భక్తిధనంబొండె ♦ యుక్తమగును;
శ్రీధవుండలరెడు ♦ సేవయన్యంబేది
భక్తినాఁబడు సేవ ♦ పరిబలదేని?
గీ॥ కాన నిశ్చలభక్తియే ♦ కలిగియున్న
బొందఁ దగినది కలదెయా ♦ పుడమియందు?
భక్తిలేకున్న సౌఖ్యంబు ♦ ప్రబల దబల
భక్తి లేకున్న నేటికి । శక్తినున్న

సత్య—మహాత్మా నారదా? గ్రహించితిని; నీ బోధసుధ నా హృదయకుహారమునఁ బ్రవేశించి యంతఁ దనుకనందావరిల్లియున్న యజ్ఞానాంధకారమును పటాపంచలు గావించినది. చెప్పుము. నానాథుండు మగిడి నాకెట్లులభించునో చెప్పుము.

నార—(త్వరలో) ఇపుడు నాయాశయదీ దేరినది పారిజాత మీవరకేలభించినది. సత్యభామా గర్వభంగముసంపూర్ణ మందినది. (ప్రకా) అమ్మా? సత్యా? నీకునీనాథుండు కావలయునేని నేచెప్పినచొప్పునచేయవలయును,

వసం—(తనలో) నీవు చెప్పినట్లు చేయఁబట్టియే యింతవఱకు వచ్చినది. లేకున్న సత్యభామగారి వసిశా గుఁడియుండెడిది మహానుభావుఁడవునీవు సామాన్యుఁడవా?

సత్య—నారదా చెప్పుము నాథునిబ్రతిగ్రహించుటకు పాయము చెప్పుము. లేకున్న నామేనఁ బ్రాణములు నిలువవు. నాహృదయమున నీవలెకే పరిభవాగ్నిరగుల్కొనినది నీటముంచినను, పాలముంచినను నీ దేభారమునినమ్మినన్ను పాపించుచున్నాను కర్తవ్యమును బోధింపుము

నార—చెప్పువఱకునా పాణములను దీయుచున్నావు. చెప్పి నపిమ్మట సపత్నీ మాత్సర్యము చేతనట్లు చేయనంమువేమో సుమీ ముందే యోజించు కొనుము

సత్య—(తనలో) ఈతఁడు సపత్నీ మాత్సర్యమను చున్నాఁడు కోపపోసియా రుక్మిణీదేవి పాదముల కడకు నన్నుఁబంపు నాయేమి? (సవితర్కముగ) ఎయినఁ దప్పదు. ఱోటిలో తలదూర్చి రోకటి పోటునకు వెఱువనేల? (ప్రకా) నారదా నీవు చెప్పినచొప్పునఁ జేసెదను నాథుని ప్రతిగ్రహించుటకుఁ గర్తవ్యమును బోధింపుము.

నార—అమ్మా? సత్యా? నీనాథునితో సరితూగ జేయు పదార్థమా రుక్మిణీ దేవియొద్దనున్నది.

వసం—కొంప ముంచినావయ్యా?

సత్య—(తనలో) చంపినాఁడు. పాడునారదుఁడు తనపక్షపాతమును బోనిచ్చు కొనలేదు. (ప్రకా) నారదా? కేవలమునీవు నన్ను వంచించుటకో, లేక, హేళన సేయుటకో, నాకిట్టి సలహా నొసంగు చున్నావు. కాదేని నాకంటె రుక్మిణి మిక్కిలి భాగ్యవంతురాలా? నావద్ద లేని ఆభరణము లామెయొద్ద నేమిగలవు.

వసం—దేవిగారక్కడే పప్పులో గాలిడు చున్నారు.

నార—అమ్మా, సత్యా, తిరిగి నీవు అజ్ఞానమునఁ బడుచున్నా

వుగదా రుక్మిణీదేవియొద్దనున్న పదార్థమాభరణముకాదు భాగ్యముకాదు సంపదకాదు కాని భక్తి! నిశ్చలమగు భక్తి!! అసమానమగు భక్తి!! ఆమె యుద్దానితోఁ జినకనీక పత్రమును సమర్పించినను, చాలును వేయుమాటలేల? వేయి పలుకులేల? నీకు నాథుడే కావలయునన్న రుక్మిణీ సదనంబున కేఁగి, ఆమెను బ్రార్థించి తీసికొనివచ్చి, నీనాథుని దూచికొనుము లేకున్న నీయిష్టము నీయది. నాయిష్టము నాయది. రావయ్యా కృష్ణా వేఱొకవీధికి బోవుదము.

(ఇరువురు నిష్క్రమింతురు.)

జాంబ—(సహాస్యముగా మిత్రవిందతో) రావే అక్కా! మనము వెళ్ళి ముందుగా నీసంగతి పట్టపు దేవికిఁ దెలియఁ జేయుదము.

వసం—నేనునుంబోయెదను. తుదకీ నాటకమెట్లు ముగియునో చూడవలసి యున్నది

(జాంబవతి, మిత్రవింద, వసంతకుఁడు నిష్క్రమింతురు.)

సత్య—అక్కటా! నాకుఁ బరమ శత్రువగు రుక్మిణిని నేనుపోయి బ్రతిమాలుకొనుటా? ఎంత పరాభవము! ఎంతదారుణము! (కొంచెమాఁగి) ఏమయినఁ దప్పదుగదా! నాకుగర్వ భంగమొనరించుటకే వీరెల్లరు నైక్యమై యిట్టినాటక మాడుచున్నారు. నళినీ! రమ్ము. ఇప్పుడు నాసవతి యింటి కేగవలయునఁట? (ఇరువురు నిష్క్రమింతురు.)

చతుర్థాంకముసంపూర్ణము.





ఓమ్

శ్రీకృష్ణతులాభారము.

పంచమాంకము.

మొదటిరంగము—రుక్మిణీసదనము.

(ప్రవేశము రుక్మిణి, జాంబవతి, మిత్రవింద)

జాంబ—అక్కా! ఆ సత్యభామ దౌర్జన్యమును నీవు సహింపరాదు. తగినట్లు అనుభవింపఁజేసియే తీరవలయును.

మిత్ర—అక్కా! నీవెల్లప్పుడు శాంతమునే వహింతువుగదా! నీవు ట్టుకదినమునాఁ డిక్కడకు వచ్చినాఁడన్న మాత్రముచేతనే యామె యింతరంధి పెంచినదే! అట్టియెడల నీవు [illegible] నూరకొనవలయును! తగినట్లు చీవాట్లుపెట్టియే తీరవలయును. మననాథునియెడల మనకుమాత్రము స్వాతంత్ర్యములేదా? హక్కులేదా! అధికారములేదా!

రుక్మి—మిత్రవిందా! జాంబవతీ! సత్యకు మనయెడల ద్వేషమని మనము కూడ నామెయెడల ద్వేషమును వ్యక్తపరచుట న్యాయమా? అట్లుగావించినంతనే మన యాధిక్యమేమున్నది? ఒకవేళ నామె యిక్కడకు వచ్చినను, ఆగ్రహింపకుఁడు తొందరపడి తూలనాడకుఁడు (ప్రక్కకుఁజూచి) అల్లదే యామె వచ్చుచున్నది. మోమున దైన్యము మిక్కుటముగా పొడసూపుచున్నది.

(అంతఃప్రవేశము సత్య.)

రుక్మి—చెల్లెలా? సత్యా? రమ్ము! ఈయాసనమునఁ గూర్చుండుము.

సత్య—అక్కా! (మాటాడక తలనువంచి దుఃఖించుచుండును)

రుక్మి—చెల్లెలా! నీకీవిచారమేల! విషయమెఱింగింపుము ఊరక శోకించిన నేమిలాభము!

మిత్ర—పాడిపాడి దుఃఖమెక్కువగుచున్నది! సత్యభామగారికి

జాంబ—ఎక్కువకాదా! చేసినపనిచిక్కదా!

మిత్ర—గుంజెలు చేసినపని.

సత్య—అక్కా! రుక్మిణీ! నాతప్పుక్షమింపవలయును. నన్ను మన్నింపవలయును.

రుక్మి—చెల్లెలా! నీవు నాయెడలఁ గావించిన అపరాధమేమి! అందు నేను క్షమించుటకేమున్నది! నీవు నన్నింత దీనముగ వేడవలయునా! అసలుసంగతి యేదో తెలుపుము.

సత్య—నాథుని నారదునకు దానమొనరించితిని.

రుక్మి—అన్నన్నా! ఎంతసాహసమొనరించితివి. సరియే గతజల సేతుబంధనముగూర్చి విచారింపనేల! పిమ్మట!

సత్య—నాథుని దిరిగి ప్రతిగ్రహింపవచ్చునని నారదుఁడు చెప్పినాఁడు,

రుక్మి—అదియుఁ గొంతమేలే! ఎట్లది!

సత్య—నాథుని తుం[illegible]యు దడి తూచి, వానిబరువునకు స[illegible]తూ గు భాగ్యము నొసంగి [illegible] కూతచుచెప్పినాడు.


రుక్మి—(తనలో) ఏమి యీ[illegible] [illegible] అవివేకము! సర్వభూతాత్మంగు శ్రీకృష్ణుని [illegible] వయునంగల రత్నరాసుల [illegible]

సత్య—[illegible] కాని [illegible] ముఖ్యావన రము నీవేడిదైన [illegible] యుము నేకూ ర[illegible]

రుక్మి—చెల్లెలా [illegible] మాట యే కాని నాయొ[illegible] [illegible] గియుం డియు నన్ను నీవిట్లు [illegible] ముగాదా

సత్య—[illegible]! [illegible] నారద మహాముని [illegible] నిన్న [illegible] నాకొసంగిచ్చినాడు, నామాటఁ గాదనక, నాథుని [illegible] యదరకు ముఖ్యమేకదా!

రుక్మి—(తనలో) ఇదియంతయు నారదుం డాడించిననాటకమే! కాకపోయిన యెడల సద్భాగ్యాన్వితయగు సత్యభా మయే సాధింపఁ జాలని కార్యమును నిరుపేదనగు నేనొనరింపఁగలనా (ప్రకా) స త్యా! మునీంద్రు నాజ్ఞయగుచున్నాను నాయొద్ద నేమియులేదు భక్తితో నొక తుళసిదళముం దీసికొని వచ్చెదను నీవేఁగి నారదుని నాథునితోఁ గూడ రప్పించి సన్నాహమున నుండుము.



సత్య—మంచిది, తడయరాదు, నీ నాశ కొముమనూచుఁగుండుఁ పోయివచ్చెదను.

(నిష్క్రమించును.)

రుక్మి—జాంబవతీ మిత్రవిందలారా! సత్యచేత నీవ్రతమును నారదుఁడు చేయించుటయు, నాథుని [illegible] బడుటయు, పిమ్మట నాతండెంత ధనమును చాలదని [illegible] చూడఁగా నిందేదియో వింతయున్నట్లు [illegible] సత్యభామకుఁ గల భాగ్య సర్వస్వము నిరుపయోగ [illegible] మెప్పుడు పెట్టుకొనవలెను కానిండు [illegible] యున్నది రండు మనము లోనికిఁబోయి, [illegible] పిమ్మట సత్యభామా సదనమున [illegible]

(మువ్వురు నిష్క్రమించుదురు)

నారదుఁడు

రెండవ రంగము—సత్యభామా సదనము.

(ప్రవేశము—నారదుఁడు, శ్రీకృష్ణుఁడు, సత్యభామ, రుక్మిణ్యాదులు వారిపేరు.)

రుక్మి—చెల్లెలా! సత్యా! ఆ త్రాసులో నిదివరకున్న ధనరాసులను, ఆభరణాదులను దీసివేయుము.

సత్య—(తనలో) ఈమెకు పిచ్చిపట్టినదో, లేక, నాకన్నులు తిరుగుచున్నవో! ఈమె చూడఁగా హస్తమున నొకతులసి దళమును

మాత్రము పట్టుకొన్నది. వివిధములగు నాభరణములన్నియుఁ దులయందిడినను, ఆవగింజంతయిన మొగ్గని తుల కేవలము తులసిదళమునకే లేచునా? కానిమ్ము. నారదుఁడు సత్యభామా గర్వభంగముతోఁ దలపెట్టిన నాటకము రుక్మిణీ గర్వభంగముతో నంతము గాకపోదు. (తులలోని ఆభరణములను దీసివేయును)

నార—కృష్ణా! త్రాసులో నొకతులయందుఁ గూర్చుండుము.

కృష్ణ—(అట్లుచేయును)

రుక్మి—(కృష్ణునకు ప్రదక్షిణము చేసి నంజలిఘటించి) మహాత్మా! దేవాదిదేవా! ఆదిమధ్యాంత రహితా! సర్వలోక పాలకా!

క. భక్తసులభుఁడవై నీవు • ఎఱుగునే
నేను నిశ్చలభక్తితో • నిన్ను సతము
గొలుతునేని ముకుందా యీ • తులసిదళమె
సమతూఁగుఁ గావుత • ప్రేమన మలర!

(అని తులసిదళముసు త్రాసున దిడును. కృష్ణుఁడు పైకిలేచునుఁ

నార—అమ్మా! సత్యభామా! నిశ్చల భక్తితత్వము నీకిప్పుడు బోధపడినదా? భగవంతుఁడు భార్యాధీనుఁడో, భక్త్యధీనుఁడో, గ్రహించితివా?

సత్య—గ్రహించితిని; మహాత్మా! గ్రహించితిని పరమాత్ముండు, జగన్నాథుండునగు శ్రీకృష్ణుఁడే నాకు నాథుండయినప్పుడచంచల. భక్తితో నాతనిని మూపొద్దులయందు సేవించి, భవపాశాలన్ని తరించుట

నా మూఁగగా సపత్నీమాత్సర్యముఁ గాలముగ్గుధారఁబోయుచున్నాను. (రుక్మిణి కాళ్లపైఁ బడి) అక్కా! నన్ను, అవివేకహృదయనగు నన్ను మన్నింపుము. పరమ పతివ్రతా శిరోమణివైన నీ మహిమను గ్రహింప లేక పలవిధముల నిన్నుఁ దిరస్కరించి నీయెడ నపచార మొనరించితిని నీవు మహాభక్తురాలవు. నీమూలమున నేనీనాఁడు తరించితిని. (కృష్ణుని కాళ్లపైఁ బడి) దేవా! ప్రాణనాథా! గర్వాతిశయమున మెలంగిన నా తప్పును సైరింపుము.

కృష్ణ—సత్యా! లెమ్ము. నేటినుండి నీవు మాత్సర్యముఁ జయింపుము.

నార—అమ్మా! నీనాథుని నీవు గ్రహించితివిగదా! ఇఁక నన్ను దూషింపవుగదా!

సత్య—ఋషిచంద్రమా! తపస్సు చేసితివి, గర్వభంగ మొనరించితివి, పరమేశ్వరుఁడు భక్తసులభుఁడే గాని భాగ్యలభ్యుఁడు కాఁడని గ్రహింపఁజేసితివి.

నార—ఆఁ కథకంటె నిఁక గావలసినదేమున్నది? (తనలో) పారిజాతముంగొనిపోయి యింద్రాణికిచ్చెదనుగాక!

కృష్ణ—నారదా! కాఁగలవన్నియు నయినవి. ఇంకేమి కావలయును? అయిన నిట్లగుఁగాక!

గీ. భక్తితత్వంబు గ్రహియించి • ప్రజలు సతము
గర్వరహితులై భువిలోనఁ • గ్రాలుఁగాక

ధర్మమభివృద్ధి పొంగగా • ధరణియందు

పాడిపంటలు గల్గుచు • …యుచు నాలర!

నాం——వెదాస్తు!

…పహను. •


…గళమ్!

శ్రీకృష్ణ తులాభారము

పంచమాంకముతో సర్వము

సమాప్తము.

శ్రీకృష్ణతులాభారము సాంగ్సు.



నారదుఁడు—

"హేపరాత్పరా దీనావనా" వలె

1. హేరమాధవా నారాయణా కేశవా. ఆఆఆఆ ॥హేరమా॥
భక్తతరణ సుజనావనశుగుణ పావనచరణా। కమలేక్షణహరి ఆఆ
ఆఆఆ ॥హేరమా॥
నిరతమునిను పాడిపిలచెద మురహర। అఖిలలోక వినుత ప్రవిమల
గుణా। గరుడగమన దురితహరణ వరదా ఆఆఆఆ ॥హేరమా॥

భళిర హరిమహిమను బెరుగగ—వలె.

2. మహిలో హరిమహిమన్ దెలియన్ బ్రహ్మాదుల వశమా ఆఆఆ
॥మహిలో॥
మురహరిచేష్టల నిర్ణయించ గన్ జాలునెవదు మహిలో ఓఓఓ ॥మ॥
మునిజనములకైనను, సురవరులకైనను
దెలియఁదగని పతితపావనుఁడు పరమసుగుణుడా తతభక్తరక్షకుడు
వశుడై లభియించెనుగా జననము గదు ధన్యతగనె ॥మహిలో॥

బలే మంచిచౌకబేరము—వలె

3. అహో! మంచిచౌకబేరము, యిదితరుణము, పోయినగ దొరకదు,
త్వరగ పడుడు సదయులార ॥అహో॥

పౌరులార! మనుష్యులైన పొందరా [illegible]ము
నడిదీని పొందనేలమూరహూ
కరుణమునాటిన కోరికలను నగచిన, తలకొప్పున తపమున్ చేసిన
మీకుదొరకదిది
ప్రీతిని దీయజేయదలచి యిటుల
అరుదెంచుడు మునుమున ॥హో॥

నన్నుబోలగల ధన్య-వలె.

4. నన్నుబోల ఘన ధన్యులెవ్వరీ ప్రకృతిని ॥నన్ను॥
తెంచినపిన ప్రాప్తియై పతికి మనోహర సుఖములెలగు గర్వమెదగ
పరమభక్తి పొసగు [illegible] ॥నన్ను॥

సత్యభామ సాగన్న.

ఈవిరోగ జలధి [illegible] గదా! వలె

5. ఈపరాభవమును గడపినగదా! [illegible] గలుగున ఆఆఆ ॥ఈ
ఓనళినీ వలనటుంచు పల్కితే నాథుని నేటు కేగగవలదని ॥ఈపరా
రుక్మిణి గృహంబు జొరకొని నాథుడు ప్రగతి సీతావుంగనవచ్చుట
ఆహా చెలి భరింపగానగినొకో ॥ఈపరా॥

మునివరా తుడకట్లుననుట, వలె.

6. మునివరా! వ్రతమంచు నన్ నంపగి తెవా? మానులెపావనులె యి
టులన్ కపటమాడ నేనెందేగుదు ॥మునివరా॥
ఏమిసేతు ఎటుజాతు ఏదిక్కున్ గనబడదే!

నాదుభర్తగనుగొన కేయుంచె మోసమాయెగా ॥మునివరా॥
ఏగతి సవతులకికి పత్నీత్వమ్ము గలుగఁగలన్
ఏవిధానమునఁగల్గనీ ఎల్లచేసితివి నారా!
ఈపున్యాయమునఁతుడ వంచెంచి మోసగిలితివి మునివి ॥మునివరా.

సలలితమురళీ సినాదమే—వలె.

పరివిమల మురళీ మనోహరాననను స్మరింతువేలా॥
వలదీరాగమికను రుక్మిణీకిడకేశవుగా॥
దయఁజేయవలదురా కదియవలదురా కోపమునాకౌకృష్ణా ॥పరివిమ॥
పరిభవ పరిహ్రాలి హృదయముసాకిదిగో విను మీ
వాక్యము తాపదము సుఖహరము దుఃఖ కరమునౌరా ॥పరివిమల॥

మీరజాలఁగలఁడా— వలె

తోసివేయగలడానాయాజ్ఞను వరితమునీమమునకున్ సత్యాపతి॥శ్రీ
నటనలోకధారీ, మురారీ, ఇవుడుమీరగలఁడా నాయజ్ఞను నాదు
వాక్యమునకుగ సత్యాపతి ॥తోసివేయ॥
వృథాకలహావహిన్కై వైదర్భిక, మీరశక్తిగలదేయోచింపఁగ, తోసి
సివేయగలడా సత్యాపతి ॥నాయాజ్ఞ॥
లలిత మధుర సుఖదంబౌ, పరిణయా స్వాదనమున యదుకుల భూమ
ణుపతినే బొందగ ॥తోసివేయ॥

రుక్మిణి—

ఘనమానమునకనినీవు— వలె

9. హ్రాదయేశుని దయతోడ మదీయసాధనున
కనుపేసఖి! అడుగనెన్నడు మును నేనిటులనిన్ను॥

॥హృదయేశు॥

ఘనమతి(గోప) మీరూ జన్మ ... బుగాన హృద
య ఫు(దుండెడగును. ఘనుపు నుతెపవేగ

॥హృదయేశుని॥

నవనీత చోరా!—వలె

10. యదుకులోకభూషా! మానినీ ... దితా!
మునిదేవపాలనా! యశోదనందనా! ॥యదు॥
(దరపాద శోభితా! ... దా!
బృందారకాది సన్నుతా! ... దాయక ॥యదు॥
(ఆనందమే ...)

శ్రీకృష్ణ ...

॥మంగళ ... —వలె

11. తగవేలనో ఓనారద! ॥తగ॥ ...
పరాత్పరుడేను- సుభక్తమునీశ్ప్రసన్నుడను
నారద ॥తగ॥
భక్తిపాశమున బంధితుండనగునేను భార్య
కెటులవశుడౌదునయ్య నీవెఱుంగవా నా
నాదుమానసమున— సత్యాగర్వమునంతా
బాపునే గ్రపియుత- ॥తగనే నో॥

శ్రీ కృష్ణుడు:—

12. ఆహా! ఇదిమాయెగా ॥ఆహా॥

కలహాశనుండా - నారదుండా - [illegible] కోర్కె

వ్రతముసేయ సత్య బ్రోత్సహించెగా ॥ఆహా॥

నోములఁగంటిని - వ్రతము తెలుఁగుదు-

కానిమున్ను - ఎన్నఁడైన - సరులు - దానమీయు

వ్రతము కలదే భువిలోనన్! ॥ఆహా॥

ప్రేమ-భక్తి-నినుసు డించునంచు నెంచు -నా-

ప్రియసతికి - సిక్కము - నిక్కము-

గర్వము - సర్వము - ఖర్వమాయె- ॥ఆహా॥

నారదుఁడు :— (సత్యభామ కృష్ణు నీదూఁగ దలంచినపుడు.)

13. భళి! చోద్యమాయెగా - భళి! చోద్యమాయెగా ॥భళి॥

ఎల్ల జీవులకు నేలిక కృష్ణుఁడు-

ఎల్లలోకముల రాజగు కృష్ణుడు-

కోటి బ్రహ్మాండములఁ గుక్షి!

గల శ్రీకృష్ణుఁడు-

ఆహా! తూఁగునే! తులఁదూఁగునే! ॥భళి॥

కాంతలు - మోహామనస్కులు-

యుక్తాయుక్తము తెలుఁగరు - ప్రేమచేత

భర్తృ గౌరవంబు వడయ నాశింతురు-

భక్తి ప్రభావము ప్రేమకుఁగలదే!

భక్తికి భగవంతుండు... వశ్యుండు ॥భక్తి॥

— సత్యభామ — నారదునితో —

14. [illegible] ! [illegible]

శమ్ము, జేసుకొను వాంఛ పోదమో మననుండు ॥ముని॥

[illegible] నా ప్రియుండు [illegible]

వీడక - పావని తలంజేసి -

రుక్మిణి! గోరక - నామాటలను

[illegible] - [illegible] - [illegible]

[illegible] - దయసేయుము! ॥ముని॥

— సత్యభామ - శ్రీకృష్ణుడు రుక్మిణీ గృహమునకేగినప్పుడు —

15. నళిని! [illegible] తునే)

[illegible]

[illegible] గృహమునకేరె -

జన్మ దినంబనెడు [illegible] — [illegible]

యింటంజేర్చె — నళినీ!

పోవలదని బ్రతిమాలితి — కోపించితి - మురిపించితి.

కాని నాదుం డాలకింపం డాయెగా॥ నేనెటులసైతునే!

బ్రతుకదియేలా! పరాభవాగ్ని మగ్నతనువు-

బ్రతుకది యేలా!

విషము నొసఁగి యసువులనేఁ బాయఁగఁ దోడ్పడవే!
॥నళినీ॥

— ◆ నళిని సత్యభామను రక్షించు సందర్భమున ◆ —

16. ఊఱడిలఁగదమ్మా! ఓదేవి! నీ ప్రాణడిలఁగదమ్మా!
నీనాథుఁడు నిజముగ నిను
ప్రాణాధికముగ - ప్రేమించెను ॥ఊఱ॥
మఱిరాఁడా - కన, బోవా!
కోపమొసఁగఁ బట్టివాని - దండింపుము కో-
పింపుము - ॥ఊఱ॥
పట్టమహిషి యనుచు నుంటి వైన-
ప్రేమ లేదు - నిజము- నిజము-
నీవన్నను మిక్కిని కాను -నీ-
కోడిదెలోకము - నీవు గీచు గీటు
దాఁటగలఁడాఁ మఱిరాఁడా కన! బోవా ॥ఊఱ॥

— ◆ శ్రీకృష్ణుఁడు అలుకఁబూనిన సత్యభామం గాంచి ◆ —

17 సఖియా! చూడవే! సఖియా! చూడవే!
మందస్మితమగు సుందర వదనార-
విందముందుఁ గోపమేలా! బాలా! కోపమేలా?
నీదుప్రేమనాశించితి- నీ
మాటను జవదా! టను నీ

తోడిదె యీలోకము సఖియా॥
అలుకఁ బూనెదేలా! ఆగ్రహంబు పడవేలా)
కనికరము ననుఁగనదగు ః కనికరమున!
గరమిడి యదమనగును - హాంబొఁకదనె హా
యి బొఁదనే పపపప - సఖియా!

— ❖ సత్యభామ కృష్ణునితో ❖ —

18. చాలుచాలు నాధా! సరసమాడె దేలా! ॥చాలు॥!
పట్టమహిషి పిలువ గనె—
చేతులు జోడించి-
యరుగవొక్కొ? పెఱుఁగ నొక్కొ! ।చాలుచాలు।

ఆమెకడకు నివరుగుము-

19. సత్యభామ తోడి సంభాషణము - నీకు సంతస
మొసఁ గూర్చదు—
కదియఁ బోకు నన్ను - వలదు - వలదు ।చాలు।

సత్యభామ కృష్ణునితో—

20. హా! హా! హా! హా! తెలిసెగా నీ మోసము
కృష్ణా! యమనందనా తెలిసెగా!
ప్రాణాధికముగ, ప్రేమించితి నని
మొదఁ దలంచి గోలనైతిగా ఆఆఆఆ గోలనై

తెగా నే [illegible] ! [illegible] ! [illegible] !

కని [illegible]

కలస్సైన [illegible]

తెలిసి నే [illegible] ! కృష్ణా [illegible]

తెలిసెనా!

[illegible] కృష్ణా [illegible] భాగ్యము

జూచి [illegible] ! కృష్ణా!

నారదు [illegible]

21. లోకరక్షకుని [illegible]

సవతులలో [illegible]

దివ్వు ఏలా యీనావంతి! నీకేలా యీనావంతి!

స్వాంతమందు గలతి యేల?

కారణ మెఱింగించు మని నారదా [illegible]

నంబు నుడువంగలను। నీకేలాయీ [illegible]॥

• నారదుడు తనలో—

18. ప్రేమంబోలు వస్తువేదు

లేదటంచు దలచుసత్య ॥ప్రేమ॥

కడుగర్వితయై హృదయంబున

తనకుసాటి బాలసాటి లేరటంచు నెంచుగా

ఏగతినైన శ్రీకృష్ణుని దానంబుగ

కై బాసి అలకచీవతీమణి సంతతిమునమాబో ద
ఈ ముగ్గ మాసేయుమా ॥ [illegible] ॥

నారదుండు [illegible]

19. సత్యభామా! కృష్ణుని ఓ! [illegible] ॥
[illegible]
[illegible] సేయు వలయు [illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible] వలయు
సత్యభామా! కృష్ణ [illegible] ॥
[illegible]
[illegible] ॥

నారదుండు—

20 యదుకులబాలా! నందకిశోరా హేకృష్ణా! ॥యదు॥
నీమహిమను పొగడగ జగతి నే తరము హేకృష్ణా!
సనకాదిమౌని వరాన్యులైన వి
జ్ఞానులైన నరులైనను సురలైనను

ధాతయైన నీవృద్ధైనను నీమహిమ తెలియగ లేదుగా । హేయుడు
తరించెనా మనుజన్మ తానయ నీవానన తెలియని తరించెనా మనుజన్మ
యేటికిసిల నాదిమాని భాగ్యమునే నేటికి ॥యము॥

సత్యభామ —

21. ఆహా! చోద్యమాయెగా ॥ఆహా॥
సిరుల నెన్ని తెచ్చి
తులనిడినను తూగంగబోదు మాలసురాపము మోసమా!
నాపాపమా! సంతాపమా! ॥ఆహా॥
సంపదాస్త్రైతిమునే కోరుకొంటినే యనుచు మనమున దునంచి
వ్రతముసేయ బూనితిన్
మానియుం బ్రాణనాథుంకును
గలసిచేయు మోసమిదియో లేక నా
భ్రాంతియో! ॥ఆహా॥
ఏమిసేతు దైవమా? ఎవరునాకుం గో
డ్పుదురు? నాథునెట్లు
మగిడి పడయుంగలను ॥ఆహా॥

సత్యభామ—

22. తనయుని జూపుమంచు సత్యమామలు
ప్రశ్నించిన నే
నేమందును? కృష్ణా! మోసమాయె కృష్ణా!
మానిమాట విశ్వసించి మనసుకష్టపెట్టుకొంటినే

సవతులలో [illegible] వెత్తుక
[illegible]తున [illegible]
నా మనవియోగము [illegible] [illegible]
[illegible] శ్రీ [illegible]
[illegible] న [illegible]
భ[illegible]క్రో[illegible] [illegible] [illegible]
వాసుదేవ [illegible] చిం [illegible]
[illegible]ను నేఁ [illegible] కృష్ణా!
ఇది [illegible] నా [illegible]ము
[illegible]ము [illegible] [illegible] జాలు [illegible]
[illegible] [illegible] [illegible]ము [illegible]ము
[illegible] [illegible] కృష్ణా!

జా వ ళి —

23 చాలుఁజాలు సఖ్యా!
నీ తోడి [illegible] |చాలు|
నా [illegible] [illegible]
మునికొసఁగితివా!
అంతగర్వమా! ఇంతులమగు మాకను నీవలె
సఖికామము గలదను నుడి
మరచితివా! |చాలు|

ధన్యాశి—

24. కరుణా [illegible]! [illegible] దేవా! ।కరుణా।

సదయుఁడ [illegible]

మానవుల [illegible] ।కరుణా।

[illegible]

[illegible] ।కరుణా।

భక్తమందార ముక్తి[illegible]దాయక

నిర్వికార నిరంజన సదా[illegible]!

అమర[illegible] గుణగణ[illegible]

సత్వరముగ [illegible]

సవినయముగ [illegible]

[illegible] ।కరుణా।

నారదుఁడు—

25. అహో! [illegible] శ్రీకృష్ణుని [illegible]

సంపదలకు భాగ్యములకు [illegible]

[illegible]

పరమాత్ముఁడు [illegible]

పావనుఁడు భక్త[illegible] ।అహో।

బేలలౌచు మూర్ఖవనితలు

పరమేశుని స్త్రీలోలునిగా

మదిదలంతు రదిమిథ్యా శ్రీలోలుఁడు

స్త్రీలోలుఁడు కాఁడు కాఁడు నిశ్చలభక్తియె

బంధువుఁ గలదు వాని కానియన్యములు

గాంచలేవుగుణ త్నాకరు శ్రీకృష్ణుని ।అహో।

సంపూర్ణము.

స్వంత ప్రచురణములు

సంగీత సావిత్రి	0-12-0	సారంగధర	0-12-0
జయంత జయపాల	0-12-0	మీరాబాయి	1- 0-0
సత్యహరిశ్చంద్ర	0-12-0	బర్మాబ్యాండిట్	1- 0-0
సంగీతకాంతామణి	0-12-0	పాండవజ్ఞాతవాసము	0-12-0
జారవిలాసము	0-12-0	భక్తకుచేల	0-12-0
రోషనార	0-12-0	రాధాకృష్ణ	0-12-0
పాదుకా పట్టాభిషేకం	0-12-0	అనసూయ	0-11-0
లంకాదహనము	0-12-0	రామదాసు	0-12-0
ద్రోణప్రతిజ్ఞ	0-12-0	బొబ్బిలి	6-12-0
పద్మవ్యూహము	0-12-0	చింతామణి	0-12-0
శ్రీకృష్ణలీలలు	0-12-0	శశిరేఖ	0-12-0
శ్రీకృష్ణరాయబారం	0-12-0	సతీతులసి	0-12-0
సంగీత ప్రహ్లాద	0-12-0	ద్రౌపది	0-12-0
శ్రీకృష్ణతులాభారము	0-12-0	ప్రమీల	0-12-0
కనకతార	0-12-0	అహల్య	0-12-0

యీనాటకములేగాక యితర కంపెనీల నాటకములు సరసమైన ధరలకు దొరకును.

వలయువారు:—

కాళహస్తి తమ్మారావు అండ్ సన్సు,

సంస్కృతాంధ్ర బుక్కు డిపో,

రాజమండ్రి.

15319